Regd. No., 92

THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

Estd 1920

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ.

గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరానికి	రు	27-00
అర్ధ సంవత్సరానికి	"	14-00
3 నెలలకు	"	7-00
విడిగాపి	7	పైసలు
ఆదివారం సంచిక	10	"

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

సంపుటి 18 సంచిక 44 | హైదరాబాదు | 15 ఫిబ్రవరి, 1965 | సోమవారం | 4 పేజీలు 7 పైసలు

అధికారభాషా విషయంలో రాజ్యాంగ సవరణ ప్రతిఘటనకు జనసంఘ నిర్ణయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14: ఇంగ్లీషు ఉన్నాదులకు సంతృప్తి పరచటానికి భాషాసమస్యపై రాజ్యాంగ సవరణ తలపెడితే భారతీయ జనసంఘం ఎదిరించగలదని జనసంఘం ప్రధానకార్యదర్శి శ్రీ దీనదయాళ్ ఉపాధ్యాయ నేడిక్కడ పత్రికటించారు.

అధికారభాషా చట్టం అమలులోనికి వచ్చినప్పటికీ ఇంగ్లీషు ఉపయోగము నిరవధికంగా కొనసాగడానికి అవకాశ ఉన్నదని అందువలన హిందీయేతర రాష్ట్రాల వారి అనుమానాలు ఆధారంలేనివి శ్రీ ఉపాధ్యాయ అన్నారు.

చైనావాదన "తీవ్రమైన" దనీ మరొక సారి భారతప్రభుత్వ ఖండన

ఆధీన ప్రాంతమంతా తమదేనని, ప్రస్తుత "సరిహద్దు" సిసలైనదని పెకింగ్ బుకాయింపు

కొలంబో ప్రతిపాదనలు ఆమోదించాలనిహితవు: చైనా లేఖకు ఇండియా జవాబు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14

ప్రస్తుతం తమ ఆక్రమణ క్రింద ఉన్నటువంటి భూ భాగమంతా తమదేనని, ఎంతోకాలంనుండి కూడ ఈ ప్రాంతం తమ అధీనంలోనే ఉన్నదని రెండు దేశాలకు యిదే సరిహద్దు అంటూ అక్రమంగా ఆక్రమించుకున్నటువంటి మన భూభాగం గురించి చైనా చేసిన వాదన "తీవ్రమైన" దని భారత ప్రభుత్వం తోసివుచ్చింది.

గత నవంబర్ 14 వ తేదీన పెకింగ్ నుండి వచ్చిన ఒక లేఖకు మొన్న యిచ్చిన సమాధానంలో ఇప్పుడు వాస్తవంగా చైనా అధీనములో ఉన్నట్టు చెప్పబడుతున్న ప్రాంతమంతా 14,500 మైళ్ళు జలవంతంగా లాక్కొనబడినదేనని భారత ప్రభుత్వం పేర్కొన్నది.

చైనాచే దురాక్రమణ జరిపినటువంటి ఈ ప్రాంతమంతా భారత దేశానిదేనని వాదించడానికి చరిత్రే ఆధారమని, అలా కానిపక్షంలో పెకింగ్ తన వాదనను సమర్థించుకొనవలసియిప్పుడు చరిత్రను తిరగవ్రాసి కొత్త అధ్యాయాలు సృష్టించవలసియుంటుదని భారత ప్రభుత్వము స్పష్టీకరించినది. చైనాకు మొన్న పంపిన లేఖ ఈరోజు విడుదల చేయబడింది.

లడక్ పశ్చిమ భాగములో తమ అధీనములో ఉన్నట్టు చెపుతున్న ఈ సరిహద్దు పొడుగునా చైనావారి నికులు ఇప్పుడు రాళ్ళు, గుట్టలను పేరుస్తూ పోతున్నారని కూడా ఈ లేఖలో తెలుపబడినది.

వాస్తవమైన సరిహద్దుగా తాము పేర్కొనేదే ఇండియా-చైనాల మధ్య వాస్తవ సరిహద్దు అనీ, తమ సైనికులు గుర్తుకొరకు ఇప్పుడు అక్కడ రాళ్ళు, గుట్టలేసి పోయడములేదనీ, అసలు తమకు అలా చేయవలసిన అగత్యము కూడా లేదనీ, తమ భూభాగమేదో తమ అధీనములోనే ఉన్నదనీ, చానిపై చైనా ప్రభుత్వము నవంబరు 14 న పంపిన లేఖలో వివరించినది. ఇదే చారిత్రక సత్యమని కూడా వారు అన్నారు.

"చైనా భూభాగాన్ని కాజేయాలన్న తన ధ్యేయాన్ని సాధించుకునేందుకు కొలంబో ప్రతిపాదనల వల్ల ప్రయోజనం పొందాలని భారత దేశం చేస్తున్న ప్రయత్నం" ఏనాటికీ నెరవేరదనికూడా చైనా ప్రభుత్వం తన లేఖలో పేర్కొన్నట్టు తెలుస్తున్నది.

ఈ ఆరోపణను భారత ప్రభుత్వం తోసివుచ్చినది. అంతేకాక కొలంబో ప్రతిపాదనలు ఆమోదించడం ద్వారా చైనాయే ప్రయోజనాన్ని పొందాలనికూడ సూచనచేసింది.

ఒకవేళ కొలంబో ప్రతిపాదనలను ఆమోదించడం ద్వారా ప్రయోజనం పొందడానికి చైనా సిద్ధంగాఉంటే సరిహద్దు వివాదం పరిష్కారానికి శాంతియుత చర్చలకు అవకాశం ఏర్పడేదనీ, ప్రస్తుత ప్రతిష్టంభన తొలగిపోయేదని కూడా భారత ప్రభుత్వం స్పష్టీకరించినది.

అనంతపురంలో హిందీ వ్యతిరేక ఆందోళన

అనంతపురం, ఫిబ్రవరి 14

స్థానిక ప్రభుత్వ ఆర్టు కళాశాల ఇంటర్ కళాశాల పాలిటెక్నిక్ విద్యార్థులు దాదాపు 4 వేల మంది నిన్న హిందీ ఆందోళనలో పాల్గొన్నారు. తరగతులకు హాజరు లేదు.

విద్యార్థులు ఊరేగింపు తీసి హిందీ వ్యతిరేక నినాదాలు చేశారు. నిన్న హోటళ్ళు దుకాణాలన్నీ మూసివేయబడినవి.

మహారాష్ట్రి చతుర్థ ప్రణాళిక పెట్టుబడి

బొంబాయి, ఫిబ్రవరి 14

మహారాష్ట్రి ప్రభుత్వము 12,500 కోట్ల రూపాయల పెట్టుబడి మేర చతుర్థ, పంచవర్ష ప్రణాళిక కార్యక్రమాలు అమలు జరుపగలమనే విశ్వాసాన్ని కలిగియున్నది. అయితే ఎట్టి పరిస్థితులలో రాష్ట్రచతుర్థ ప్రణాళిక పెట్టుబడి వ్యయము 11,000 కోట్ల కంటే తగ్గించడానికి వీలులేదని ప్రణాళికా సంఘానికి తెలియజేయడము జరిగిన దని ముఖ్యమంత్రి శ్రీ వి.పి. నాయక్ నిన్న ఇక్కడ విలేఖరుల గోష్ఠిలో తెలియజేశారు.

కలకత్తాలో హిందీ చిత్రాల నిలుపుదల

కలకత్తా, ఫిబ్రవరి 14

వివిధ సినిమాహాళ్ళ ఎదుట నిన్న జరిపిన హిందీ వ్యతిరేక ప్రదర్శనల దృష్ట్యా నగరంలోను, శివపురాల సినిమాల్లో ప్రదర్శిస్తున్న హిందీ చిత్రాలు వారంలోపుగా కొరకు నిలివివేయబడినవి.

సుమారు 40 సినిమాలు, ఈపరిణామము కలత పెంచి చిత్రాలలో లేక ఆంగ్లము చిత్రాలలో ప్రదర్శిస్తున్నవి.

దేశ సమైక్యతా పరిపోషణకు ఏక భాష అవసరం

అంతర్భాషా సమావేశంలో ప్రసంగాలు

హైదరాబాద్, ఫిబ్ర 14

భాషానిధి, సంస్కృతి కాని ప్రజలలో పరస్పరావగాహన పెంపొందించి, సమైక్యత సాధించటానికి సమర్థవంతమైన సాధనంగా ఉండితీరాలని ప్రముఖులు పలువురు గతరాత్రి నెహ్రూ హైస్కూలు భవనంలో జరిగిన అంతర్భాషా సమావేశ ప్రారంభోత్సవములో అభిప్రాయాలు తెలిబుచ్చారు.

పరస్పర సహకార వాతావరణం సృజించడము పలన మానవ మేధస్సునే ప్రభావితం చేయగల భాష మాత్రమే జాతీయ సమైక్యతను పెంపొందించ సమర్థమని వారు అభిప్రాయపడినారు.

అడ్మిని స్ట్రేటివ్ స్టాఫ్ కాలేజికి చెందిన ప్రొఫెసరు ఏశాంబరము అధ్యక్షతవహించిన ఈ ఉత్సవాన్ని నటుడు శ్రీఅక్కినేని నాగేశ్వరరావు ప్రారంభించారు.

బ్రదర్ కాకా సాయం కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ కె. జి. శ్రీనివాసన్ తమ స్వాగతోపన్యాసములో ప్రస్తుత విచ్ఛిన్న పరిస్థితులలో దేశంలోని ప్రజలు సాధ్యమైనన్ని ప్రాంతీయ భాషలు నేర్చుకోవాలని, ఈ విషయములో అంతర్భాషా సంఘమువంటి సంస్థలు తోడ్పడగలవని చెప్పారు.

దేశంలోని ఇరవది రెండు భాషలు ఉపయోగింపబడాలనే వాదన సమంజసమే కాదని, ఒక జాతీయ భాష ఏర్పరచబడాలని, ఈ సందర్భములో సినీ రంగము కృషి పేర్కొనతగినదని శ్రీ అక్కినేని అన్నారు.

మహబూబ్ కాలేజి హైస్కూలు మాజీ ప్రిన్సిపాల్ శ్రీ కె. కోటీశ్వరన్, ఉస్మానియా విశ్వవిద్యాలయ తమిళ విభాగపు అధిపతి శ్రీ డి. సింగారవేలుకూడ ప్రసంగించారు.

సంఘ కార్యదర్శి శ్రీ ఆర్. శివరాజన్ నివేదిక సమర్పించారు. శ్రీ వి. పాండురంగారావు వందన సమర్పణగా వించారు. శ్రీ ప్రసాదు బృందము వారిచే "మానవుడు" ఏకాంకిక ప్రదర్శింపబడెను. శ్రీ మూకల సత్యనారాయణ బృందము కర్నాటక సంగీత కచ్చేరి చేశారు.

కేరళ మధ్యాంతర ఎన్నికలు రాజకీయపార్టీల సన్నాహాలు

త్రివేండ్రం, ఫిబ్రవరి 14

మార్చి 4వ తేదీన జరుగనున్న కేరళలోని మధ్యాంతర ఎన్నికలలో అసెంబ్లీ నియోజకవర్గాలలో 78 శాతమందు ప్రతి దానికి ముగ్గురు అభ్యర్థులకన్న ఎక్కువగ పోటీ చేయనున్నారని స్పష్టమవుతున్నది.

అసెంబ్లీలోని 133 స్థానాలకై 558 మంది పోటీ చేస్తున్నారు. 1960 లో జరిగిన మధ్యాంతర ఎన్నికలలో 12 స్థానాలకై 812 మంది పోటీ చేసినారు.

అప్పుడు 7 నియోజకవర్గాలలో ముఖాముఖి పోటీలు జరుగగా, ప్రస్తుతము నాలుగు స్థానాలకై మాత్రమే ఇట్టి నేరుపోటీలు జరుగగలవు. 32 స్థానాలకై ముక్కోణ పోటీలు, 54 స్థానాలకై నలుగురు అభ్యర్థుల పోటీలు జరుగగలవు. 33 స్థానాలకై ఐదుగురు అభ్యర్థుల పోటీలు, 11 స్థానాలకై ఆరుగురు అభ్యర్థుల పోటీలు, రెండిటిలో ఏడుగురు అభ్యర్థుల పోటీలు జరుగుచున్నవి. ఉదుమా నియోజకవర్గములో అన్ని పోట్లకన్న ఎక్కువగా తొమ్మిదిమంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు. వీరిలో ఏడుమంది స్వతంత్రులు.

కమ్యూనిస్టు మిత్రపక్షాలు 9 స్థానాలకు, కాంగ్రెసు 133 స్థానాలకు, కమ్యూనిస్టు వ్యతిరేక సమితులు 74 స్థానాలకు సంయుక్త సోషలిస్టు పార్టీ 29 స్థానాలకు, ముస్లిం లీగు 15 స్థానాలకు పోటీ చేస్తున్నారు.

అధికారయుతముగ గుర్తించబడని పార్టీలలో కేరళ కాంగ్రెసు తిరుగుబాటుదారులు 61 అభ్యర్థులను, స్వతంత్రపార్టీ 15 అభ్యర్థులను, జనసంఘ్ 16 అభ్యర్థులను, ఆర్. ఎస్. పి. పార్టీ 14 అభ్యర్థులను, ప్రజాసోషలిస్టు పార్టీ 7 అభ్యర్థులను, మిగిలిన చిన్న పార్టీలకు కొద్ది సంఖ్యలో అభ్యర్థులను పోటీకి నిలబెడుతున్నాయి.

దాదాపు అన్ని పార్టీలు కొన్ని నియోజకవర్గాలలో స్వతంత్రులకు మద్దతు నిస్తున్నాయి.

దుకాణాలు వాణిజ్య సంస్థల సమీకృతబిల్లు

మార్పులు అవసరమని శ్రీ కిశోర్‌దత్ వివరణ

హైదరాబాద్, ఫిబ్ర 14

రాష్ట్రములో వివిధ సంస్థలలో పని చేస్తున్న ఉద్యోగుల ప్రయోజనాలు రక్షింపబడాలంటే ప్రస్తుతము సెలెక్టు కమిటీ పరిశీలనలోనున్న దుకాణాలు వాణిజ్యసంస్థల సమీకృత బిల్లులో కొన్ని మార్పులు అవసరమని ఆంధ్రప్రదేశ్ దుకాణోద్యోగుల ఫెడరేషను అధ్యక్షుడు శ్రీ కె. కిశోర్‌దత్తు నిన్న ప్రకటించిన పత్రికా సమావేశములో ఇక్కడ జరిగిన దుకాణోద్యోగుల ప్రత్యేక సమావేశంలో నొక్కి చెప్పారు.

నిన్న ఉదయము ప్రారంభమయి, రెండురోజులపాటు జరుగనున్న ఈ సమావేశములో రాష్ట్రము నలుమూలలనుండి సందర్శకులైన ప్రతినిధులు పాల్గొంటున్నారు.

ఫెడరేషను కార్యకలాపాల నివేదికను కార్యదర్శి శ్రీ వి. వాసుదేవ్ సమర్పించారు.

శ్రీ కిశోర్‌దత్తు ఫిబ్రవరి 1వ తేదీలో పనిచేస్తున్నవారికి ఇప్పుడున్ని బిల్లులో న్యాయము చేకూరదు కాబట్టి వారి విషయములో ప్రత్యేకముగ బిల్లు అవసరమని, మద్రాసు రాష్ట్రములోని పద్ధతులపై హోటళ్ళలో పనిచేస్తున్న వారివిషయములోకూడ ప్రత్యేక బిల్లు అవసరమని తెలిపారు.

వారంలో ప్రత్యేకదినాలలో సెలవులు కాకుండా ప్రతిఆదివారము సెలవుగ పరిగణించబడాలని, ఎనిమిదిగంటలు మాత్రమే పనివేళముగ నిర్ణయించబడాలని చట్టము క్రింద రాగల ఉద్యోగుల నిర్వచనము స్పష్టీకరించబడాలని, పరిశ్రమలలో వలె బోనసులు పొందరుకావున దుకాణోద్యోగులకు సంవత్సరము సర్వీసుకు ఒకనెల జీతము గ్రాట్యూటిగా ఇవ్వబడాలని, సహకారసంస్థలలో పని చేయువారు, హమాలీలు, చేనేతపని వారుకూడా ఈ చట్టముక్రింద తేబడాలని కిశోరుదత్తు మాచించారు.

నాగ ప్రాంతంలో శాంతి నెలకొనినందుకు స్వతంత్రపార్టీ హర్షం

బొంబాయి, ఫిబ్రవరి 14

నాగ ప్రాంతములో శాంతి సంఘం చేయుచున్న కృషిని స్వతంత్రపార్టీ అభినందించినది. శాంతి పరిరక్షణ జరవలయునన్న నాగ ప్రాంత ప్రజల సత్రీవ కోరికను ఉభయవర్గాలు గౌరవించగలవన్న ఆశాభావాన్ని స్వతంత్రపార్టీ వ్యక్తపరిచినది. పార్లమెంటు సభ్యులు పరిశీలన బృందంలో ఇటీవల నాగ ప్రాంతములో పర్యటించి వచ్చిన శ్రీ ఎన్. జి. రంగా, శ్రీ ఎం. ఆర్. మసానీలు, స్వతంత్రపార్టీ సమావేశములో అక్కడి పరిస్థితులను వివరించారు. అజ్ఞాత నాగ విప్లవకారులు, భారత సైనికులు కొంత కాలముగా కాల్పులను విరమణ చేయడమువల్ల శాంతియుత పరిస్థితులు నెలకొనినవని అక్కడి ప్రజలు ఆనందిస్తున్నారని వారు తెలియజేశారు.

మద్రాస్ సంఘటనలకు రాష్ట్రపతి నిరసన

న్యూఢిల్లీ, ఫిబ్ర 14

భాషా సమస్యపై ఇటీవల దక్షిణభారతంలోజరిగిన అవాంఛనీయమైన సంఘటనలను గర్హిస్తూ అతురాలా అని ప్రజాస్వామ్యానికి పగా చేసినవిగా భావించి నిస్సంకోచంగా తీవ్రముగా నిరసించాలని రాష్ట్రపతి డా. రాధాకృష్ణన్ వక్కాణించారు.

అల్లరి చర్యల వలన ఉద్వేగ, జుగుప్స, ఉద్రిక్తత వ్యాపిలి పోగలవనీ, దానిని అదుపులోనికి తీసుకోనేందుకు మరుక తిరిగి చాలాకాలం పట్టగలదనీ, అందువలన అలాంటివి చెలరేగనీయరాదని రాష్ట్రపతి అన్నారు.

సహనమూ, ఇచ్చిపుచ్చుకోనేతత్వం పెంపొంద వలసిన అవశ్యకతను పదే పదే వక్కాణిస్తూ ఇలాంటి పరిణామాలు ఊహించి సాధ్యమైనంతవరకు వాటిని నివారించడంలోనే రాజకీయ జ్ఞాన త్వం ఉండగలదని రాష్ట్రపతి పేర్కొన్నారు.

సహేతుకంగా అందరి ఆమోదంతో చట్టబద్ధమైన పరిపాలనకే ప్రజాస్వామ్యము ఉన్నదనీ, మానవతాయుతమయిన, గౌరవప్రదమైన, సాహచర్య పేరలతుణాలనే అది కాంక్షించగలదనీ అందువలన అవాంఛనీయ సంఘటనల (మద్రాసు రాష్ట్రంలో జరిగిన) నిరోధానికి మనం చేయవలసినదంతా చేశామా లేదా అనే విషయంలో ఆత్మపరీక్ష అవసరమని డా. రాధాకృష్ణన్ అభిప్రాయపడినారు.

పార్లమెంటు సభ్యుల మాతన హోస్టలు 'వల్లభాయి పటేల్ హాస్టల్'కు ప్రారంభోత్సవం చేసి దానిప్రక్కనే స్వేచ్ఛా భారత పార్లమెంటు తొలి సభాపతి స్వర్గీయ మావలంకర్ అడిటోరియం కుంకుంకుస్థాపనచేస్తూ రాధాకృష్ణన్ ఈ విషయాలు పేర్కొన్నారు.

తిరుత్తినిలో రూ॥ 5 వేల విలువ అమూల్యగ్రంథాలు దగ్ధం

రాష్ట్రపతి పూర్వీకుల భవనంపై దాడి చేసిన హిందీ వ్యతిరేక ఉద్యమకారుల దుశ్చర్య

మద్రాసు, ఫిబ్ర 14

తిరుత్తునిలో, రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ పూర్వీకులకు సంబంధించిన ఒకయింటిపై గత శుక్రవారం నాడు ఐదువందల మంది హిందీ వ్యతిరేక ప్రదర్శకుల గుంపు ఒకటి దాడి చేసి ఆ భవనంలో నిర్వహింపబడుతున్న గ్రంథాలయంనుండి విలువైన గ్రంథాలను బైటకు తెచ్చి కుప్పపెట్టి భస్మంచేశారని తెలుస్తున్నది.

తిరుత్తిని రాష్ట్ర రాజధానికి 50 మైళ్ల దూరంలో ఉన్నది. రాష్ట్రపతికి మద్రాసు విశ్వవిద్యాలయం నుండి బహూకరుణగా ఈ గ్రంథాలయానికి లభించిన చాలా విలువైన గ్రంథాలు దగులు తగులబెట్టారు. అయితే యీ గ్రంథాలయంలో హిందీ పుస్తకాలు ఏమీ లేవు.

తగలపెట్టబడిన గ్రంథాల విలువ సుమారు ఐదువేల రూపాయల వరకు ఉండవచ్చునని మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం నేడిక్కడ పత్రికలవారికి తెలియజేశారు.

వినోబా భావేకు శ్రీ భక్తవత్సలం తంతి

మద్రాసు, ఫిబ్రవరి 14

భాషా సమస్యపై దక్షిణ భారత దేశములో చెలరేగిన అల్లర్లను నిరసిస్తూ పూనిన నిరాహార దీక్షను విరమించవలసినదిగా విజ్ఞప్తిచేస్తూ మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం ఆచార్య వినోబాభావేకు నేడొక తంతి పంపారు.

టర్కీ మంత్రివర్గ పతనం

అంకారా, ఫిబ్ర 14

టర్కీ జాతీయ శాసనసభలో నిన్న రాత్రి బడ్జెటుపై జరిగిన ఓటింగులో ప్రధాని ఇస్మెత్ ఇనోను ప్రభుత్వము ఓడింపబడినది.

ఎనుబదేళ్ళ వృద్ధుడు శ్రీ ఇనోను అంతకు క్రితము బడ్జెటు ఓటింగులో కూడా ఓడిన పక్షంలో దానిని తమ ప్రభుత్వముపై అవిశ్వాసముగ పరిగణించగలమని శాసనసభలో పకటించారు.

అధికారభాషగా హిందీతోపాటు ఇంగ్లీషు కూడా కొనసాగటానికి శాసన రూపములో హామీ

భవిష్యత్తులో ఆందోళనల నిరోధానికి అవసరమని శ్రీ సుబ్రహ్మణ్యం వెదిరింపు

స్వర్గీయ నెహ్రూ, శ్రీ శాస్త్రి హామీలను తానునమ్మినా "ముందు ఈస్థానం ఆక్రమించే కొత్తవారివైఖరి ఎలాఉండునో" అని ఆహార మంత్రి భయం

కోయంబత్తూర్, ఫిబ్రవరి 14

హిందీ వ్యతిరేక ఉద్యమములో జరిగిన దౌర్జన్య కాండకు గర్హించ వలసినదే కానీ, ఈ దౌర్జన్య కాండకు మూల కారణమేమిటో కూడా పరిశీలించ వలయునని తమ పదవికి రాజీనామా చేసిన కేంద్ర ఆహార మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడిక్కడ ప్రకటించారు.

ఇకముందు ఆందోళన జరగకుండా నిరోధించాలంటే ఇంగ్లీషు ఉపయోగము కొనసాగి పునకు చట్టరూపంలో హామీ అవశ్యావశ్యకమని నేడిక్కడ పత్రికల వారితో మాట్లాడుతూ శ్రీ సుబ్రహ్మణ్యం సృష్టీకరించారు.

నెహ్రూ హామీలు, శ్రీ లాల్ బహద్దూర్ ప్రకటనలు సంపూర్ణముగా అమలు జరగ గలవని తమకు నమ్మకం ఉన్నప్పటికీ స్థానము భవిష్యత్తులో కొత్తవారు ఇతరులైనా ఆక్రమించినప్పుడు పరిస్థితి ఎలా ఉండగలదో చెప్పజాలమని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు.

రాజ్యాంగ సవరణ కష్టసాధ్యమైన విషయమైనప్పటికీ అధికార భాషా చట్టానికి సవరణలు చేర్చటము ద్వారానో లేక పార్లమెంటుచేమరొక శాసనము కూడా పొందించ బడడము ద్వారానో హిందీతోపాటు అధికార భాషగా ఇంగ్లీషు ఉపయోగం కూడా కొనసాగటానికి శాసనముద్వారా వీలు కలిపించాలని ఆయన అభిప్రాయపడినారు.

తమ స్వస్థానం, స్వంత నియోజకవర్గమైన పలచ్చాలో ఒకరోజు పర్యటనకై మద్రాసు నుండి విమానంలో నేటిఉదయం ఇక్కడకు వచ్చిన కేంద్ర ఆహార మంత్రి యిక్కడ జరిగిన దౌర్జన్య సంఘటనలను తీవ్రంగా నిందించారు.

మహత్తరమైన సాంప్రదాయాలు సాంస్కృతి కలిగినటువంటి భూమి మాది అని మద్రాసు ప్రజలు చెప్పుకొన్నప్పటికీ యిటీవలి దౌర్జన్యసంఘటనల వలన మనమింకా ఆటవిక జాతి దశలోనే ఉన్నామని ఋజువు చేసుకొనడం జరిగినదని ఆయన అన్నారు.

కొంతమంది పోలీసులు వధించబడిన మొరటు పద్ధతులైనవేమీ, పోలీసులు కాల్పులు జరుపవలసిన పరిస్థితి ఏర్పడుటయైతేనేమీ మరమించా పాపస్థానం సంపాదించిన దశకు రాలేదనే విషయాన్నే తెలుపగలవని మంత్రి అభిప్రాయపడినారు.

స్థానిక నాయకులు, విద్యార్థులు అధికారులతో ముచ్చటించి, వీరు అనంతరం శ్రీ సుబ్రహ్మణ్యం పొవెచ్చా వెళ్ళారు.

పాక్ ఆక్రమిత కాశ్మీర్ ప్రాంతం

శ్రీనగర్, ఫిబ్ర 14

పాకిస్తాను ఆక్రమిత కాశ్మీరు ప్రాంతంలోనున్న ప్రజలు తమ నాయకులకు కొందరికి హజ్ యాత్ర చేయుటకై పాస్‌పోర్టులు ఇవ్వరికారణంగా తీవ్రమైనఅసంతృప్తి వెలిబుచ్చుతున్నారని ఇక్కడ అందిన వార్తలబట్టి తెలియుచున్నది.

ఆక్రమిత ప్రాంతములో జరుగుతున్న అమానవీయ చర్యలు వెలికి రాగలవన్న భయముతో పాకిస్తాన్ ప్రభుత్వము ఈకాశ్మీరు నాయకులకు పాస్‌పోర్టులివ్వ నిరాకరించినదని తెలియుచున్నది.

వాణిజ్యం గురించి నేర్పే ఆటలు

మద్రాస్, ఫిబ్రవరి 14

శ్రీ పి. ఆర్. కృష్ణ నారాయణన్ ఉత్తర ఇంగ్లండ్, హాల్ యూనివర్సిటీ కాలేజీలో వాణిజ్య నిర్వహణ పద్ధతులలో శిక్షణపొందుతున్నారు. శ్రీనారాయణన్ స్వస్థలం మద్రాస్ వయస్సు 25 సంవత్సరాలు.

బ్రిటిష్ ప్రభుత్వ విద్య, సైన్సుశాఖ బ్రిటిష్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఏర్పాటు చేసినవి ఈ పోస్టుగ్రాడ్యుయేట్ డిప్లమాశిక్షణను శిక్షణ సంవత్సరం వాణిజ్య పద్ధతులు నేర్పే ఆటలు టివి తరిపిణలో, వాణిజ్యనిర్వహణలో వలేమ్యములను సార్థకమైనంత వాస్తవంగా ప్రదర్శిస్తారు ఈ ఆటలలో. వాణిజ్యములోనే విద్యార్థులు మంతనాలు జరిపి నిర్ణయాలు చేస్తారు. ఆ తర్వాత అధ్యాపకులతో చర్చించి పొరపాట్లనుసరిదిద్దుకుంటారు.

శ్రీనారాయణన్‌తోపాటు ఘనా విద్యార్థి ఒకరూ తొమ్మిదిమంది బ్రిటిష్ విద్యార్థులూ కూడా యీ శిక్షణ పొందుతున్నారు ఆర్థిక శాస్త్రం, వాణిజ్యశాసనాలూ, సరకులను కొనడము విక్రయించడాలూ, పారిశ్రామిక సంబంధాలవంటి వాటిని నేర్పుతారు శిక్షణలో.

గృహాలలో విరివిగా విద్యుత్ వాడకం

బాన్(డాడ్): ఫిబ్ర 14

పశ్చిమ జర్మనీ విద్యుచ్ఛక్తి 1964లో 100 బిలియనులకోట్లు అదనపు విద్యుచ్ఛక్తిని సప్లయి చేయాలి గత పదేళ్ళలోను విద్యుత్ ఉత్పత్తి రెట్టింపు అయింది. పారిశ్రామికపరంగా పదిశాతంగా వుంది. ఇందులో ప్రయివేటు వాడకాల పెరుగుదల గమనార్హం. గృహాల సంఖ్య పెరగడం, విద్యుత్ పరికరాల వాడకం హెచ్చడం ఇందుకు కారణమని చెప్పవచ్చు. (యు. పి. ఎస్)

మద్రాసు పరిస్థితిపై శ్రీమతి ఇందిరాగాంధీ అభిప్రాయాలు

మంత్రి మండలికి వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14

భాషాసమస్యపై దక్షిణభారతదేశములో ఉత్పన్నమైన పరిస్థితిని గురించి చర్చించేందుకు ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహద్దూర్ శాస్త్రి నేడు కూడా 40 నిమిషాలపాటు మంత్రివర్గ సమావేశము జరిపారు.

ముఖ్యమంత్రుల సమావేశం జరిగి ఈ విషయం చర్చింపబడేవరకు హిందీయేతర రాష్ట్రాలవారికి ఇవ్వవలసిన హామీలు పదిలంగా ఉండాలనే దానిని గురించి నిర్ణయం గైకొనబడకూడదనే ఈ సమావేశము భావించినట్టు తెలుస్తున్నది.

దక్షిణ భారత పరిస్థితిని సమీక్షించేందుకు గత గురువారం నుండి ప్రతిరోజు మంత్రివర్గ సమావేశము జరుగుతూనే ఉన్నది.

ఈరోజు సమావేశములో ఇందిరాగాంధీ మద్రాస్ పరిస్థితిని గురించి తమ అంచనాలు వివరించినట్టు తెలుస్తున్నది

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయ విస్తరణ

తిరుపతి, ఫిబ్రవరి 14

నాలవ పదవీకాలములో శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో పోస్టుగ్రాడ్యుయేట్ కాలేజీని విస్తరించబడటమేగాక క్రొత్తగా కెమికల్ ఇంజినీరింగు, పురాతత్వ శాఖలు నెలకొల్పబడగలవని, రేడియోషను పరిశోధనశాల కూడా ఒకటి స్థాపించబడగలదని వైస్ ఛాన్సలరు డాక్టరు వి. సి. వామనరావు నిన్న ఇక్కడ జరిగిన స్నాతకోత్సవ సందర్భమున సమ్మేళనపు నివేదికలో చెల్లడించారు.

నిన్న 1,162 మంది పట్టభద్రులు స్వయంగా డిగ్రీలుపుచ్చుకోగా గైరు హాజరులో 488 మంది డిగ్రీలు తీసుకొన్నారు

భిలాయ్, బొకారో ఉక్కు కర్మాగారాలకు రూపకల్పనచేసినసంస్థ

—వి. ఇల్యాషెంకో

1961లో బెంగళూరులోని యంత్ర నిర్మాణ కర్మాగారాన్ని నేను మొదటిసారి సందర్శించినప్పుడు. చాలా మంది భారతీయులకు ముఖ్యమైన సోవియట్ పారిశ్రామిక సంస్థలను గురించి బాగా తెలుసునని గ్రహించాను. మొదట ఇది నాకు కొంచం ఆశ్చర్యాన్నే కలిగించింది. అయినప్పటికీ ఆ ఫ్యాక్టరీలో ఒక అరగంట సేపు గడపేసరికి దాని కీలకము నాకు దొరికింది. ఈ యంత్రాలు మాస్కోలోని శాస్త్రీ పాలిటెక్నికల్ కర్మాగారంలో నిర్మింపబడ్డాయి అని అంటూ ఒక భారతీయ ఇంజనీరు ప్లేనింగు యంత్రాలను, ట్రైట్ లేతులను, పర్టిల్ లేతులను ఇతరయంత్రాలను నాకు చూపారు. అవన్నీ ఆ యంత్రాగారములో పరుసగా నెలకొల్పబడి వున్నాయి. యంత్ర పరికరాలను తయారు చేసే ఆ ఆటోమాటిక్ యంత్రాలలోని ముఖ్యాంశాలను ఆయన నాకు ఎంతో నేర్పుతో వివరించారు. ఆ సందర్భంలో భారత, సోవియట్ పారిశ్రామిక సంస్థల మధ్య నున్న స్నేహ సంబంధాలను గురించి ఆయన పేర్కొన్నారు. అప్పుడు నాకు ఇలా అనిపించింది. సోవియట్ ఫ్యాక్టరీలు ఏమేమి తయారు చేస్తున్నాయో భారతీయ కార్మికులకు, ఇంజనీర్లకుగాక మరెవరికి తెలుస్తుంది? మాస్కో, లెనిన్ గ్రాడ్, స్వెర్డ్‌లోవిస్క్ ఇంజనీరింగు కర్మాగారాలలో తయారు చేయబడిన క్లిష్టమైన యంత్రాలతో వారు పనిచేస్తున్నారు. యూరల్ మాష కర్మాగారంలో తయారయే వాటిని గురించి భిలాయ్ ఉక్కు కర్మాగారంలో పనిచేసే వారికి బాగా తెలుసునని నేను నమ్మకంగా చెప్పగలను. ఎందుచేత నంటే వారికి కావలసిన పరికరాలను ఆ కర్మాగారమే సప్లయి చేసింది. అలాగే రాంచీ ఇంజనీరింగు కర్మాగారంలోని భారత కార్మికులు చెల్యాబిన్స్క్, ఆల్మా-ఆటాలలోని సోవియట్ కార్మికులు తయారు చేసిన యంత్రాలను ఉపయోగిస్తున్నారు.

అయినప్పటికీ భారత దేశంలో నిర్మాణంలోనున్న సంస్థలకు పరికరాలను సరఫరాచేయని సోవియట్ సంస్థలుకూడా కొన్ని భారతదేశపు జాతీయ పరిశ్రమాభివృద్ధితో స్నేహిత సంబంధం కలిగి వున్నాయి. వాటిని గురించి కొద్ది మంది భారతీయనిపుణులకు మాత్రమే తెలుసు. అటువంటి సంస్థలలో ఒక దానిని గురించి అందులో పనిచేసే వారిని గురించి ఇక్కడ చెబుతాను.

గ్రిపోమెజ్ అనేది, సోవియట్ ప్రభుత్వ ఉక్కు, ఇనుము కర్మాగారాలకు రూపకల్పన చేసే సంస్థకు సంక్షిప్తనామం. ఈ సంస్థ చరిత్ర సోవియట్ ఇనుము, ఉక్కు పరిశ్రమ చరిత్ర. సోవియట్ యూనియన్‌లోని పెద్ద ఉక్కు పరిశ్రమలన్నింటికీ ప్లానులు యీసంస్థలోనే రూపొందించబడ్డా . 1930 దశాబ్దంలో మొట్టమొదటి సోవియట్ ఉక్కు కర్మాగారమైన మాగ్నిటోగోర్స్క్ ఉక్కు కర్మాగారాన్ని నిర్మించాలనే భావం యీ సంస్థలోనే కలిగింది.

మాగ్నిటోగోర్స్క్ కర్మాగారానికి రూపకల్పన చేసిన శాఖ, గ్రిపోమెజ్‌లోని శాఖలలో కల్లా ఉత్తమమైన శాఖ. మిత్ర దేశమైన భారత దేశంలో నిర్మింపబడ్డ మొట్టమొదటి ఉక్కు కర్మాగారమైన భిలాయ్ కర్మాగారానికి ఆ శాఖయె రూపకల్పన చేయడం అనేది యాదృచ్ఛికంగా జరిగినదికాదు. ఆ శాఖకు అధిపతి అయిన బోరిస్ వొయెవోడిన్ భిలాయ్‌కర్మాగార నిర్మాణంలో చీఫ్ ఇంజనీరుగా వున్నారు. అయన ఇదివరలో చాలా ఉక్కుకర్మాగారాలకు రూపకల్పన చేశారు. 1955-వ-సం-లో భిలాయ్ కర్మాగార నిర్మాణానికి సల నిర్ణయం చేసిన ఘనత కూడ ఆయనకే దక్కింది. దానికి శంఖుస్థాపన జరిగినప్పుడు ఆయన దగ్గరే వున్నారు. బోరిస్ వోయెవోడిన్, ఆయన అనుచరులు భిలాయ్ కర్మాగారంతో ఏదేళ్ళ నుంచి సంబంధం కలిపి వున్నారు. ఏదేళ్ళ నుంచి వారు పట్టుదువకుండా, ఎంతో కష్టపడి అక్కడ పనిచేస్తున్నారు. భారత, సోవియట్ కార్మికుల, నిపుణుల దృఢ నిశ్చయంతోను, శ్రమతోను, మధ్యప్రదేశ్‌లో నిర్మింపబడిన ఆ కర్మాగారానికి సమకాలీన ఇంజనీరింగ్ శాస్త్ర రీత్యా ఉండవలసిన లక్షణాలన్నీ వున్నాయి. నేడు, ఉక్కు పరిశ్రమలో ఉపయోగింపబడే పద్ధతులన్నీ అక్కడ ఉపయోగించబడ్డాయి.

వోయెవోడిన్‌ను నేను మొదటిసారి ఆయన కార్యాలయములో కలుసుకున్నాను. ఆ గదిలోకి ప్రవేశించగానే ఎదురుగా గోడ మీద వున్న పెద్ద ప్లాను నన్ను ఆకర్షించింది. అది గోడనంతనూ ఆక్రమించింది. అదే భిలాయ్ కర్మాగారపు ప్లాను.

భారత దేశపు జ్ఞాపకార్థము మీరు దీనినిక్కడ పెట్టుకున్నారా? అని అడిగాను. ఆ పటం చేసి చూపుతూ—

లేదు, లేదు గతంతో దీనికేమి సంబంధం లేదు. ఇది భవిష్య భిలాయ్ చిత్రం అన్నారాయన నవ్వుతూ. మొట్ట మొదట భిలాయ్ కర్మాగారాన్ని సాలికి 10 లక్షల టన్నుల ఉత్పాదనశక్తి గలదిగా రూపకల్పన చేశాము అని బోరిస్ వోయేవోడిన్ వివరించారు. అయినప్పటికీ దాని ఉత్పాదక శక్తిని ఎక్కువ చేయవలసి వుంటుందనే సాంకేతిక విషయాన్ని కూడా దృష్టిలో పెట్టుకునే ఆ రూపకల్పన చేయబడింది. గత రెండు సంవత్సరాలుగా సోవియట్ నిపుణులు భిలాయ్ కర్మాగారపు ఉత్పాదక శక్తిని 25లక్షల టన్నులకు పెంచేందుకు కావలసిన బ్లూప్రింటులను, దానికయే ఖర్చుకు అంచనాలను తయారు చేయడంలో నిమగ్నులై వున్నారు.

1,719 ఘనపు మీటర్ల పరిమాణంగల పెద్ద పెట్లుడు కొలిమి 500 టన్నుల లోహం పట్టే 7వ ఓపెన్ హెర్త్ కొలిమి 1964 ఆఖరున పని ప్రారంభించాయి. ప్రస్తుతం 5వ పెట్లుడు కొలిమి కొత్త కోకింగ్ బ్యాటరీలు నిర్మింపబడుతున్నాయి. అదే సమయంలో గ్రిపోమెజ్‌లో రేపు భిలాయ్‌పెట్లుడుకొలిమికిరూపకల్పన జరుగుతోంది. ఆ రూపకల్పనకు సంబంధించిన డ్రాయింగులను తయారు చేయడంలో భారతీయ ఇంజనీర్లు కూడా పాల్గొంటున్నారనేది గమనించ వలసిన విషయం కాదా? మన రెండు దేశాల మధ్య విజయవంతంగా కొనసాగుతూన్న ఆర్థిక సహకారానికి భారతీయ నిపుణుల సాంకేతిక నైపుణ్యము పెంపొందిన దనడానికి ఇది తార్కాణము కాదా?

1965తో భిలాయ్‌లో నిర్మాణ కార్యకలాపాలుపూర్తిఅవుతాయి. అయినప్పటికీ భారత-సోవియట్ లోహ పరిశోధకుల మధ్యనున్న స్నేహ సహకారాలు మాత్రము కొనసాగుతూనే వుంటాయి. మరో పెద్ద నిర్మాణ కార్యక్రమము—బొకారో ఉక్కుకర్మాగార నిర్మాణం— మన ముందు వుంది. శక్తిమంతమైన ఆ కర్మాగారానికి కావలసిన సాంకేతిక డిజైనులు, ఓలెగ్ గ్రిగోరియేవ్ అనే చీఫ్ ఇంజనీరు నాయకత్వాన తయారు చేయబడుతున్నాయి. గ్రిపోమెజ్‌లోని రూపకల్పన ఇంజనీర్లు దాని బ్లూప్రింట్‌ను అంచనాలను సిద్ధం చేస్తున్నారు.

భారతదేశ చరిత్రకు సంబంధించిన ప్రాచీన పత్రాలు

న్యూఢిల్లీ, ఫిబ్ 18

ప్రాచీన పత్రాల వినిమయం విషయంలో సోవియెట్ రష్యా, భారత దేశాలు చేసుకున్న ఒప్పంద ఫలితంగా, క్రీ శె. 1708నుంచి 1988 సంవత్సరం వరకూ గల కాలానికి సంబంధించిన భారత దేశ చరిత్ర రష్యా-భారత దేశాల సంబంధాలకు చెందిన ప్రాచీన పత్రాల ప్రతులను భారత దేశములోని రష్యా రాయబారి కార్యాలయంలో సాంస్కృతిక వ్యవహారాల ఉద్యోగి శ్రీ ఎ వెల్కోవ్ భారత ప్రాచీన పత్రాలయము డైరుక్టరు శ్రీ కె.డి. భార్గవాకు అందజేశారు.

శ్రీ భార్గవా నాయకత్వాన 1964 మార్చిలో రష్యా వెళ్ళిన భారత ప్రతినిధివర్గం ఈ ప్రాచీన పత్రాలు కావాలని కోరడం జరిగింది.

—....

ఆర్కిటిక్ మంచుగడ్డలను నిర్మూలించగలమా?

మాస్కో, ఫిబ్ 14

సోవియట్ సముద్ర శాస్త్రజ్ఞుడైన ఆచార్య వ్లాడిమిర్ సమోయ్‌లెంకో అభిప్రాయం ప్రకారం, ఆర్కిటిక్ మంచుగడ్డలు కనక ఒకసారి కరిగింపబడితే అవి తిరిగి ఏర్పడవు

ఆ సమస్యను గురించి శాస్త్రజ్ఞులు ఇప్పుడు చర్చలు జరుపుతున్నారు ఆర్కిటిక్ మండలంలోని మంచుగడ్డలను కరిగించడానికి శక్తిమంతమైన ఆధునిక సాధనాలను ఉపయోగించే విషయం వారు ఆలోచిస్తున్నారు.

చాలా మంది సోవియట్ పౌరుల లాగనే బొకారో కర్మాగార నిర్మాణాన్ని గురించి వినడానికి ఎంతో సంతోషించాను. దాని వివరాలను గురించి తెలుసుకోవాలనుకున్నాను. నేనుఅడిగే ప్రశ్నలకు వివరమైన సమాధానాలు చెప్పగల్గిన వ్యక్తి బొకారో కర్మాగారపు నిర్మాణంలో పని చేసే ఓలెగ్ గ్రిగోరియేవ్. ఆయనను నేను 1964 అక్టోబరులో కలుసుకున్నాను. అప్పుడే ఆయన భారత దేశం నుంచి తిరిగి వచ్చారు. అక్కడ సోవియట్ ఇంజనీర్లు, ఆ కర్మాగార నిర్మాణానికి సంబంధించిన సాంకేతిక విషయాలను గురించి పరిశీలించి వచ్చారు. ఆ కర్మాగారానికి అవసరమయ్యే ముడి పదార్థాలు, ఇంధనం మొదలైన వాటిని గురించి భారతీయ నిపుణులతో చర్చించి ఒక నిర్ణయానికి వచ్చారు.

బొకారో కర్మాగారాన్ని గురించి ఆయన నాతో ఇంకా ఇలా అన్నారు: "ఈ కర్మాగారం ఒక్క భారత దేశంలోనేగాక, యావత్ ఆగ్నేయాసియాలోనే పెద్దది అవుతుంది. అది పాలుకి40లక్షలటన్నుల ఉక్కు కడ్డీలను ఉత్పత్తి చేస్తుంది, దాని మొదటి విభాగం 15 లక్షల నుండి 20 లక్షల టన్నుల ఉక్కును ఉత్పత్తి చేస్తుంది. బొకారో కర్మాగారం అత్యంత ఆధునికమైన యంత్రపరికరాలతో నిర్మింపబడుతుంది. శక్తిమంతమైన కోకింగ్ బ్యాటరీలు ఒకసింటరింగు ఫ్యాక్టరీ 2 వేల ఘనపు మీటర్ల పరిమాణంగల పెట్లుడు కొలుములు (ఇవి భిలాయ్ కర్మాగారంలోని వాటి కంటే శక్తిమంతమైనవి) నెలకొల్పబడతాయి, ఉక్కును ధారావాహినిగా కరిగించి పోయడంలో సోవియట్ యూనియన్ సాధించిన రాజా పద్ధతి కూడ ఇక్కడ అనుసరించబడుతుంది ఒక్క మాటలో చెప్పాలంటే, అది భిలాయ్ ఉక్కు కర్మాగారానికి ఏ విధ గాను తీసిపోకుండా వుండటమేగాక, సాంకేతికంగా దానినిమించి వుంటుంది."

తమ సంభాషణను ముగిస్తూ ఓలెగ్ గ్రిగోరియేవ్ ఇలాఅన్నారు: "ప్రధానమైన యీ ఉక్కు కర్మాగారానికి రూపకల్పనచేసే పని అప్పగించబడినందుకు మా బృందం ఎంతో గర్విస్తోంది. తమ జాతీయ పరిశ్రమలను అభివృద్ధి చేసుకోవడములో మిత్రులైన భారత ప్రజలకు, సోవియట్ ప్రజలు ఎల్లప్పుడూ హృదయపూర్వకంగా సహాయము చేస్తున్నారు.

మా శ్రమశక్తి, సాంకేతిక విజ్ఞానాన్ని వారికి అందజేయగల్గుతున్న దుకు మేము చాలా సంతోషిస్తున్నాము."

"భారతీయులు అందరిచే ఆరాధింపబడిన భక్త శిఖామణి పురందరదాసు"

"పరిత్రాణాయ సాధూనాం, వినాశాయచ దుష్కృతాం; ధర్మ సంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే" అనిన గీతాచార్యుల సూక్తి మరి భారతదేశ చరిత్ర తెలిసిన వారికి మరల చెప్పనవసరం లేదు. ఈపవిత్రమయిన భారత భూమిలో వేద సంస్కృతి యొక్క పరిస్థితి విషమించి వైదికులు వేసినపుడల్లా ఆ భగవంతుడు యేదో ఒక మహాత్ముని రూపంలో అవతరించి అప్పటి కాల పరిస్థితులకు తగినట్లుగా మానవునికి ముక్తిప్రదానమునకు ఒక మార్గముచూపుచునే ఉన్నాడు. అట్టి భగవద్దివతారమూర్తులలో ఒకరు పరమ భక్తాగ్రగణ్యుడు శ్రీపురందర దాసులు. వీరు అఖిలభారత దేశ మండలి ప్రముఖ వాగ్గేయకారులలో తలమానికమువంటి వారు. కర్నాటక సంగీత పితామహుడను కీర్తిపొందిన వారు. వీరు కన్నడ భాషలో రచించిన కీర్తనలు దాదాపు 475000 వరకు గలవని శ్రీనివాసదేవ; అన్న శ్రీ దాసుల వారి కీర్తన ఆధారముగ పరిశోధకులు ఊహించుచున్నారు. ఉపనిషత్తులలోని అమృతసారము అంతా కీర్తనల రూపమున వీరినోట వెలువడిన దనవచ్చును. అకాల గోపాల మందరు ప్రజలను ఉత్తేజపరచి భక్తిపరవశులను చేయగలిగినశైలి, పదగుంఫనలూ వీరి రచనలందున్నవి.

వీరు క్రీ.శ. 1484 సంవత్సరమున జన్మించినారు. రక్తాక్షి నామ సంవత్సర పుష్య బహుళ అమావాస్యకు సరియగు క్రీ. శ. 1564 సంవత్సరంలో అనగా 80 సంవత్సరముల వయసున పరమపదించినారు. దీనినిబట్టి వీరుత్యాగరాజాది వాగ్గేయకారులకన్నప్రాచీనులనీ, ఇప్పటికి ఇంచుమించు 400 సంవత్సరములకు పూర్వులనీ తెలుచున్నది ఇంతవరకు వీరి జన్మస్థాన నిర్ణయవిషయమున రెండు అభిప్రాయములు అవుతే పుట్టినవి. కొందరువీరు బళ్ళారి జిల్లాలోని హంపీకి దగ్గరలోఉండు "పురందర గడ; మను గ్రామమున పుట్టినవి అనగా మరికొందరు వీరిని పూనాపట్టణము కు 18 మైళ్ళదూరమునగల 'పురందరగడ' లోకి తీసుకొనివెళ్ళి అక్కడ పుట్టించారు.

అది ఏమి అంధుల ఖర్మమో కాని ఆంధ్ర ప్రాంతములబుట్టి ఆంధ్రులుగా ఉండి గొప్పవాగ్గేయకారులనడిగిన మన ఆంధ్రులు పరాజితులే చేసినారు. 'తమ కార్యంబు పరిత్యజించియు పరార్థ ప్రాపకులు' కదా ఆంధ్రులు! త్యాగరాజును తమిళుల ఆరాధ్యదైవ సమానుని చేసితిమి. నిన్న మొన్నటి వరకు ఆంధ్రగా యుండిన బళ్ళారి జిల్లా వాడైన పురందర దాసును సైతము కన్నడ దైవ్యతులకు ధారాదత్తము చేసితిమి, కదా? వీరు మాధ్వ బ్రాహ్మణులు కావడమూ, ఈనాడు, వారా నాడు అన్నిచిన ప్రాంతాలు కన్నడ రాష్ట్రమున చేరిపోవడమూ ఆధారముగా శ్రీ దాసుగారిని కన్నడీయుని చేయగలరేమో? కాని అది యథార్థమనిపించుకొనదు. మొన్నటివరకు బళ్ళారిజిల్లా తెనుగుజిల్లాగాఉండడమూ ఆంధ్రలక్ష్మి అనపే మానముగా వర్ధిల్లిన విజయనగర రాజులచే నిర్మితమైన హంపీదేవాలయ మంటపములలో వీరు చాల కాలము ధ్యానస్థితో యుండినందున ఆమంటపమునకు 'పురందాసు మంటపము' అన్న పేరు నిలచిపోవడమూ దైవ్యతులు యీనాటికీ ఆ ధర్మదేశమున యొందరో గొప్పవారైన వారు ఈనాడునూ ఉండడూ మొదలగు వానినిబట్టి శ్రీదాసులు వారిని అతి లేశికగా ఆంధ్రేతరుడు అనుటకొందరపాటు అనిపించుకొనును. ఆ పరిస్థితి నిర్ణయములు చరిత్ర-భాషా-రాష్ట్ర వాదులకు విడచిపెట్టి మహాత్ముని గ మాత్రమే మనము గుర్తించి ఆదరణ ఘటింతముగాక!

వీరి జనకులు పరదప్ప, జననీ కమలాంబ వీరు మాధ్వ బ్రాహ్మణులే అయినను వరదప్ప అనేక ప్రాంతములలో రత్న వ్యాపారముచేసి గొప్పధనవంతుడైనాడు. పురందరుని బాల్యమున 1. తిమ్మప్ప, 2. తిరుమల రాయప్ప, 3. తిమ్మప్ప, 4. కృష్ణప్ప, 5. శ్రీనివాసులు అని అనేక నామములతో పిలుచుచుండెడివారని చారిత్రకులు అంటున్నారు కనుక పురందర దాసులు అన్నది వీరికి తర్వాత కాలమునవచ్చిన బిరుదు నామములయి ఉండును. తండ్రియొక్క రత్నాలవ్యాపారి అయినను వంశము పండిత వంశము కావడంతో పదహారేండ్ల ఈడునాటికే సంస్కృత కన్నడములలో నిర్దుష్టమైన పాండిత్యమును ఆర్జించినారు. వీరికి16వయేటనే సరస్వతీబాయి అను కన్యతో వివాహం జరిగినది. వీరికి ఒక కుమార్తె--నలుగురు కుమారులు కలిగినారు.

వీరికి ఇరువదియవయేట తండ్రి గతించుటతో వ్యాపార భారము మీద వేసికొన్నారు పురందరులు. ఆవ్యాపార మహాత్మ్యతో ఇకయే నిర్గుణమునూ దగ్గరకు రానీయనంతట ధనతృష్ణలో నిత్యములు పురందరుని పరిచినవి. వీరి ధర్మపత్ని సరస్వతిబాయి కులధర్మపత్ని సరస్వతిబాయి కులధర్మపత్నికి శాస్త్రకారులు నిర్ణయించిన షట్కర్మములు అన్నీ గలిగిన స్వాధి, ఈనాడు దేశమంతటా ఆరాధనా మన్నన లందుకొంటున్న స్థాయికి పురందరునితెచ్చినది అమహాసాధ్వి సరస్వతీ బాయి మాత్రమే.

మనదేశ చరిత్ర వెదకిన అనేకులు మహాత్ములుగా మారిపోవుటకు వారి ధర్మపత్నులు మాత్రమే కారకులు అని తెలియగలదు, జగద్గురువులు ఆదిశంకరులే తమ దేవి అపరాధ స్తోత్రంలో--

"చితాభస్మాలేపో గరళమశనం,
దిక్పటధరో,
జటాధారీ, కంఠేభుజగపతి హారీ,
పశుపతిః
కపాలీ, భూతేశో, భజతి జగతీ కైక
పదవీం,
భవానిత్వత్పాణి గ్రహణపరిపాటీ ఫల
మిదం!

అనగా పళ్ళు కాళ్ళుశానవుబూడిదా ఆహారమూ విషమూ, దిక్కులేకట్టు గుడ్డలైన దిగంబరత్వమూ, జడలు దాల్చిన జుట్టూ, కంఠం చుట్టూ పాములూ, శువులమీద పెద్దరికమూ తలకాయ పుర్రెలో తిడీ, పిశాచములకు నాకత్వమూ ఇన్ని అవలక్షణాలుండినా ఆశంకరుడు జగదీశ్వర పద నామముగా ఆరాధి పబడుతున్నాడంటే అందుకు కారణము నీపాణిగ్రహణము యొక్క మాహాత్మ్యమే గదా జగజ్జననీ!' అన్న సూక్తి తరువాత వెలుగొందిన అనేక మహాత్ముల పూర్వచరిత్రలు పరిశీలించినవారి కులపత్నులే స్ఫూర్తిప్రదాతలు అనీ, శంకరుల సూక్తి పరమ సత్యము అనీ బుజువగుచున్నది. శ్రీ తులసీదాసు, పురందరదాసులవంటి మహనీయులనేకులు ఈ కోవకు చెందినవారే గదా?

కాని బ్రాహ్మణునకు కావలసినది కుమారుని ఉపనయమునకు కావలసిన ధనము! ఆభరణములు కావు. దాని మార్చిడికి కావలసిన లౌకిక ప్రజ్ఞలు లేనివాడు-"బుద్ధిజాడ్య జనితోన్మాదు" డైన శ్రోత్రియుడు. పాపం పురందరునివద్దకే అంగడికివెళ్ళి ఆ ముక్కెరను అమ్మజూపినాడు. దానిని పురందరుడు చూడగనే తన భార్య ముక్కెర అని అనుమానపడినాడు. దానిని కీలు వేసి పెట్టెలో భద్రపరచి, వెంటనే ఇంటికి వెళ్ళి, భార్యను ముక్కెరతెచ్చి చూపమన్నాడు. ఆమె అన్నీ ముందుగనే పసి గట్టియుండినది. ఖర కేమైనప్పటికి యెదురుఆడరాదుఅన్న నమ్మకము ఆచరణలో యుండిన కాలపు ఇల్లాలు సరస్వతీబాయి. వెంటనే తన గదిలోకి వెళ్ళి గడియవేసుకొని ఒక గిన్నెలో విషముకలుపుకొని, త్రాగుటకుముందు కొన్ని నిమిషములు దైవధ్యానమగ్నయయి కన్నులుమూసికొన్నది.

భగవన్నుడు పతివ్రతావరాధీనుడు గదా? ప్రతివ్రతాశక్తి పురాణయుగం నుండి అనుభవించిన వాడేకదా! వారి పరీక్ష చేయుటకని తలపడిన, భార్య తోడివై కుంభపు కమ్మని శాపురము నకేయె సరవసే? యెందుకనుకున్నాడేమో? అవిషపు పాత్రలో. ఆమె కట్లు తెలచుసరికి ఆమె ముక్కెర ఉండనట్లు చేసినాడు. చూడగనే భగవంతుని కరుణకు పరవశయినది ఆ ముక్కెరను భర్తకు ఇచ్చినది. నవకోటినారాయణునికి గదరగోళమైనది. వెళ్ళి పెట్టెలో చూచుకున్నాడు. గాయపైనది తాను భద్రపరచిన ముక్కెర.

ఈన ఘటన శ్రీదాసులవారి జీవితమును పూర్తిగ మార్చివైచినది. ఒక్క భగవదారాధన తప్ప తన సర్వ సంపదనూ దానములకిచ్చి వదలించుకున్నాడు. ఆనాటి నుండి ఆహారహాలు భగవత్సంకీర్తనలోనే మునిగిపోయినాడు. ఆనేకు హిమాచలము ముమ్మారులు పర్యటించి సంకీర్తనల ద్వారా పామర భక్తకోటికి సుగమ భక్తిమార్గమును నిర్మించి చూపినాడు.

భగవంతుడు యెప్పటికీ భక్తవశకుడుకదా? తన లీలల చూపి పురందరుని జన్మ పావన చేసినాడు. ఇక పావనజన్ములైన తనభక్తునిమాహాత్మ్యము లోకము చూడవలసియున్నది భక్తులు నిర్మమతా భావులు. వారికి తమ గొప్పదనమును చూపవలెనన్నదే ఆసక్తి కలిగి యుండును. ఇక ఆ బాధ్యత కూడ భగవంతునిదే! ఒకనాడు పురందరులు గ్రామాంతరము వెళ్ళియుండు సందర్భమున వారి ఇంటికి ఒకగొప్ప ధనికుడైన బంధువు వచ్చినాడు. ఒకనాటి నవకోటి నారాయణుడు ఆనిపించుకున్న పురందరుని ఇల్లు అప్పుడు లక్ష్మీదేవి అంతఃపురమై యుండినది. ఇంటిలో సర్వశూన్యం! పురందరునిభార్య సరస్వతీబాయి అలోచించి, పొరుగి టివారి వద్ద పరువనవేదియున్నదని తెలిసికొని దానిని అడిగి తెచ్చి ఒక తన ఇంటిలోని వస్తువును బంగారమనుగాదేసి. ఆ బంగారమమ్మి, కావలసిన సరకులుతెచ్చి బంధువును ఆదరించి, ఇంటి గౌరవమును దక్కించుకొన్నది. దాసులవారు ఇంటికివచ్చి ఈవిషయం తెలిసికొన్నారు. అప్పటికే కాంచనవైమధ్యం పరాశాస్త్రనందినది ఆగ్రహంతో వెంటనే ఆ వరునివేదిని. వెళ్ళి నదిలో పారవైచినాడు. అది విన్న ఆప్రక్క ఇంటి ఇల్లాలు మొరపెట్టుకొనగా జాలిలిగి కుమారునికొరకు నదిలోకి దింపి దానిని తెప్పించి ఇచ్చినాడు.

నాడుదుడే వీరి రూపమున అవతరించినాడను వరకు వెళ్ళినది పురందరుని గానకలా ప్రతిభ. వీరి కీర్తనలకు, దాసరపదగళు, దేవరనవరు అని అందురు. వీరి కీర్తనలు అన్నీ సంవాద రూపములో జాతీయ సామెతలతో వేదాంత పరతత్వ బోధనాత్మకములుగ ఉన్నవి. లోక సామాన్య విషయములనే ఇతివృత్తములుగ దేవికొని విమర్శించి వానిలోని ఉచిత-అనుచితముల తేల్చి సులభ శైలిలో కీర్తనలు రచించుటచేత పండితపామరులందరికీ స్తోత్రపాత్రములైనవి. బాలకృష్ణుని లీలలు వర్ణించు కీర్తనలూ, గోపికా విరహగీతములూ మొదలగునవి అనేకములు రచించినారు. వీరి కీర్తనలు అన్నియును "పురందర విఠల" అన్నముద్రాంకితపు మాటలతో యుండుటచే పండరి విఠలాంకితములు.

వీరునరళమైనస్వరముతోమాయామాళవ గౌళ రాగమున మొదట రచించిన దానినిచ గీతశాస్త్రప్రారంభ విద్యార్థులకు నేటికీ పాఠ్యభాగముగ వాడుచున్నారు. వీరు ఉచ్చస్వర వరుసలోను అలంకారములను పిల్చారి గీతములను ఘనరాగ గీతములను ప్రబంధాలను కూడ రచించినారు. వీరి వలెనే ఆకాలో త్యాగరాజునూమాయామాళవ గౌళరాగమునను కృతుల నిర్మించినాడందురు. త్యాగరాయలు తామరచించిన "ప్రహ్లాద విజయము" అను గ్రంథమున పురందర దాసులను అనేక రీతుల స్తోత్రము చేసినారు.

పురు వ్యాసరాయల శిష్యకోటిలో ప్రధానులు పురందరునిపట్లగుడివేలు వ్యాసరాయలు చూపు ప్రేమాదరములకు తోడి శిష్యులకు కన్నుకుట్టినది. ఒకనాడు గురువులను పక్షపాతము చూపుటకు కారణమునూ గ్రహము తప్పి ప్రశ్నించినారు. గురువులు పురందరుడు దివ్యయోగి అని అవాలి వారు శిష్యులకు తృప్తికలేదు. ఈర్ష్యామాత్సర్యాలే ప్రకటమినవి.

ఒకనాడు శ్రీ వ్యాసరాయలు తమ దేవతారాధన ముగియగనే శిష్యులను ప్రసాదముకుపిలిచినాడు. పురందరుడక్కడలేడు. మిగతా విద్యార్థులు వెళ్ళినారు. గురుదేవులు పురందరుని పిలుచుకమ్మని శిష్యులకు చెప్పినారు. వారు వెళ్ళి పిలుచువచ్చినారు పురందరులను. అప్పటికాతడింకను స్నానమే చేసియుండలేదు అట్లుగనే వెళ్ళి గురువులకు నమస్కరించి తీర్థప్రసాదములు స్వీకరించి వెళ్ళిపోయినాడు. స్నానం చేయకుండుట అనెడి పురందరునిలోని లోపముతోడి విద్యార్థులకు గొప్పఅవకాశము కలిగించినది. వారు వెంటనే వెళ్ళి గురుదేవులతో ఆశ్రమములో చెప్పగా గురువులు నవ్వి-పురందరుడు ఉన్న స్థలముకుకువెళ్ళి అతనికి మీరు కనబడనట్లుగా బాగికొని అతనిచర్యలు పరీక్షించండు', అని ఆజ్ఞాపించినాడు. వారు అటులేవెళ్ళి చూచువరకు పురందరుడు నట్టనడియేటిలో ఒకబండమీద అంతకుముందు తాను శుభంచిన తీర్థ ప్రసాదములను క్రక్కుచుండినాడు. క్రక్కినప్పటికీ ఆ బండమీద అని గురువులనుండి తాము గ్రహించినప్పటి రూపమూ సమతుల్యతతో ఉండినవి పురందరుడు నదిలో మునిగి అహ్నికాదుల ముగించుకొని మరల బండమీది ఆ ప్రసాదమును ఆరగించినాడు. ఇది చూచిన తోటి శిష్యులు తమ అవివేకమునకుసిగ్గుపడిగురుదేవులతోక్షమ పణవేడుకొన్నారు. పురందరునికి నమస్కరించి అర్థించినారు.

శ్రీ గొట్టిముక్కల కృష్ణమూర్తి

ధర్మపత్నికి పరమప్రధానమైన షట్కర్మములు - కార్యేషుదాసి, కరణేషు మంత్రి, రూపేచలక్ష్మి, క్షమయాధరిత్రి, భోజ్యేషుమాతా, శయనేషు రంభా,' అనుమాటలో పురుషుని దివ్యపురుషునిచేయుటలో స్త్రీయొక్క మంత్రిత్వమే ముఖ్యమైనది ఇతర దేశములందరూ ఆమెచేసినపాటను సుగమముదేనెకివారే. జీవితంలో కొంత కాలమైనవిదవ యొంత భగవదనుభవాన్నూ మూటలు అనిపించుకున్నా, తొలుత వాస్తవమన సహజమానవులూ గృహస్థులూ అయినందున పరిశుద్ధానురాగులు కావడంతో భార్యలమాటలు అవదాటలేదేమో? లేక భార్యల ప్రవర్తనలో జ్ఞానతువుల తెరపించినవేమో? ఈ రహస్యమెరిగియె కాబోలు మనమహాకవులందరూ ఉపదేశములకు ప్రభుసమ్మితములైన వేదములూ, మిత్రసమ్మితములైన ఇతిహాసాదులకన్న కాంతాసమ్మితములైన కావ్యములే సులభమార్గమని గ్రహించినారు.

'పురందరుడు' అన్న శబ్దమునకు 'పురాణిపరిణాం దారయతీతి పురందరః - శత్రుపురములను నాశనము చేసినవారు-ఇంద్రుడు అనిభాష్యకారులు వ్యాఖ్యానించారు ఈ వ్యుత్పత్తి నిదానముగచూచిన కామ, క్రోధ లోభ, మోహ, మద మాత్సర్యములు అను అరిషడ్వర్గమునకు నివాసమూ ఈ మానవదేహము. ఈ శత్రువుల గెల్చి దేహ మమకార రాహిత్యమందుటవలన శ్రీ పురందరదాసులకునూ అన్వయించగలదు అనవచ్చును.

వీరు ఆదిలో లోకసామాన్యుడుగనే యుండినాడు. వీరి 20 వ సంవత్సరమున తండ్రి గతించి, ఇటిపెత్తము దేతికందినది. వీక్రామగతముగా రత్నాలవ్యాపారమె సాగించినారు అందులోనే 'నవకోటినారాయణుడు', అన్నబిరుదునూ పొందినారు సంపదకు సమానముగనే వీరిలో లౌకిత్వమునూ పరాకాష్ట చెందసాగినవి. ఆ వాసనాక్షయమునకు కాలము పురించినదేమో? భగవత్పరీక్షలు ఇతనియెడల ఆరంభమైనవి. ఒకపుడు ఒక బీద బ్రాహ్మణుడు నవకోటినారాయణుడైన పురందరుని సమీపించి, తన కొమారుని ఉపనయనమునకై ద్రవ్య సహాయమును యాచించినాడు. ధనగర్వితులకు యాచకుల న్న నిర్లక్ష్యము. గతిలేకకదా కలిగియున్న తమను యాచించునది-అన్నబుద్ధి యుండదు. వారిపట్ల పిల్లి చెలగాటమాడ తిరుగు ఆ యాచకునికి 'అమీతుమీ', యేదో తేల్చవంపక, రేపు, మాపు అంటూ సుమారు ఆరునెలల పర్యంతము తన చుట్టూ త్రిప్పుకున్నాడు కాని క్రియాశూన్యమే. ఆ బ్రాహ్మణునికి విసుగెత్తి జారినది. గత్యంతర లేమకొని పురందరుని భార్య-సరస్వతీబాయిని సమీపించి జరిగినదంతయుతెల్పి సహాయమర్థించినాడు. మాతృహృదయం స్నిగ్ధం కాని పురుషహృదయము కాదుకదా! బాలుడు తండ్రిదాదన్నపుడు తల్లిపద్ధతిగా మారామరచేసిఅయినా పాధి చేకొనుట సహజముకదా? ఆమె పాపము ఆ బ్రాహ్మణునిపాట్లకెంత బాధపడినదో? వెంటనే వజ్రములుతెల్కొన్న తన 'ముక్కెరము', తీసిఇచ్చినది. ఆ బ్రాహ్మణుడాశీర్వదించినాడు.

దేవునూరులో అగ్ని ప్రమాదము 30 వేల రూపాయల ఆస్తినష్టం

(గోలకొండపత్రిక విలేఖరి)

జోగిపేట, ఫిబ్ 14

జోగిపేట పంచాయతి సమితిలో నున్న దేవునూరు గ్రామంలో ఈనెల 9నరాత్రి హరిజనవాడలో అగ్నిప్రమాదముజరిగి 10 గృహములు అగ్నికి ఆహుతి అయ్యి సుమారు 30 వేల రూపాయల ఆస్తినష్టంజరిగింది. సమితి అధ్యక్షులు శ్రీ కె. లింగారెడ్డిగార

నెదర్లాండ్స్‌లో క్షయవ్యాధి నివారణ కృషి:

డచ్ మహిళ ఆదర్శ జీవితం

హేగ్, ఫిబ్రవరి 14

క్షయవ్యాధి నివారణకుగాను ప్రత్యేకమైన కృషి నెదర్లాండ్సులో ఆరవై సంవత్సరాలనాడు ఆరంభమైంది. ఆకాలములో అది జాతీయ వ్యాధిగావుండేది. ఈనాడు పాలకు ప్రతి లక్షమందికి 2 న్నర మంది చొప్పున మరణిస్తున్నారు. ప్రపంచం మొత్తం మీదచూస్తే క్షయవ్యాధి హతులసంఖ్య అంత తక్కువగావున్నది హాలెండులో మాత్రమే. చివరకు 1945లో కూడా హతులసంఖ్య లక్షకు 68,9గా వుండేది కాని 1961 నాటికి అది 4.7 గా తగ్గింది. వ్యాధి పీడితులపంఖ్య మాత్రమే కాక, దానివల్ల హతులయ్యే వారి సంఖ్యకూడా నూటికి 97 వంతులకు తగ్గింది. వ్యాధిని పసిగట్టడానికి, చికిత్సకుగాను 1945 తర్వాత గట్టిగా జరిగిన కృషి ఫలితం ఇది. ద్వితీయ ప్రపంచయుద్ధానంతరం ప్రజలకు పుష్టికరమైన ఆహారము లభించినందున కూడా క్షయవ్యాధి తగ్గుముఖం పట్టింది.

క్షయవ్యాధి నివారణకు నెదర్లాండ్సులో జరిగిన కృషిలో నర్సులు ప్రముఖ పాత్రనిర్వహించారు. వారిలో మరియా జోహాన్నా స్పార్నేఒకడు. విజిటింగ్ ప్రొఫెషనర్లకు రాయల్ క్షయ నివారణ కేంద్రంలో శిక్షణఇవ్వడము ఈమె బాధ్యత. లేడన్‌లోని క్షయ నివారణ కేంద్రం అధ్యక్షుడు ప్రొఫెసర్ డబ్ల్యు. నోవెన్ ప్రోత్సాహంతో ఈకార్యక్రమాన్ని లేడన్‌లోనే ఆరంభించిరి. అప్పటికి ఆమె ఏభయోవడిలో పడింది.

ఆమె 25 వ ఏట ఫ్యాక్టరీ బాలికల పాఠశాలలో చేతివృత్తుల బోధకురాలుగా జీవితం ఆరంభించింది. విద్యాబోధన చేయడం మాత్రమేకాక, తన తరగతి బాలికల గృహాలకువెళ్ళి, వాటిని పరిశుభ్రముగా వుంచడానికి కృషిచేసేది. ఆహార విలువ, రుచికరమైన తినుబండారాలు, ఆహారము తయారుచేసే పద్ధతులు, మద్యపానం విరుగుడుకు గృహాన్ని ఆనందనిలయముగా చేయదగిన పద్ధతులను తల్లులకు బోధించేది ఫ్యాక్టరీ మేనేజర్లను కూడ కలుసుకొని వానిలోని పరిస్థితులను మెరుగుపరచే ప్రయత్నాలుచేసేది.

1898 లోనే ఫ్యాక్టరీ కార్మికుల స్థితిగతులను గురించి ఒక గ్రంథము ప్రచురించింది. 12 గంటల పనిరోజు, స్వల్పవేతనాలు, దారుణ గృహవసతులు, పెద్దకుటుంబాలు, రోగాలు, మద్యపానంగురించి వివరించింది. ఆమె చొరవ తీసుకొని, సాంఘిక చైతన్యం కలిగిన కొందరి పారిశ్రామికులు సహాయంతో ఫ్యాక్టరీ కార్మికుల పిల్లలకు సాయంకాలపు తరగతులు పారంభించింది. ఈపిల్లల పరిస్థితులు ఇంకా తెలుసుకొనడానికి వారి గృహాలకు వెళ్ళేది. తర్వాత సాంఘిక అవసరతల మూలకారణాల నన్నిటిని గ్రహించగలిగింది.

1905 లో ఈమెకు లైడెన్‌లోని క్షయనివారణ కేంద్రంలో విజిటింగ్ నర్సుగా నియమించారు. అప్పుడు కూడా ఆమె తనతోటి గృహాలకు వెళ్ళి, కుటుంబసంబంధాలుకోగిపూర్వ చరిత్ర వగైరాలు తెలుసుకుంటూ వుండేది, ఈవ్యాధి ఎక్కడనుంచి ఎలా వచ్చిందీ తెలుసుకొని, కుటుంబంలోని భారం తగ్గినప్పుడు పూర్తిగా వ్యాధి నివారణ అసాధ్యమనే నిర్ణయానికి వచ్చేది, ఆ భారాన్ని తగ్గించడానికి గ్రామ కార్మిక సంస్థలను ముందుకు తీసుకువచ్చేది.

ఇలా క్షయవ్యాధి నివారణకుప్రజల ద్వారా జరిగేకృషిని పూర్తిగా సమర్థించి, ప్రోత్సహించిన ప్రముఖులు ఈ మారాణి. ఈమె విల్ హెల్మ్‌రాణి తల్లి. ఈమె పేర సాలీనా "ఆమోనిధి" అని క్షయనివారణకు డబ్బు వసూలు జరుగుతుంది. దీనికి తోడు ప్రభుత్వము కూడా 90,000 పౌండులు గ్రాంటుగా స్తుఇంది.

సైనికోద్యోగులపిల్లలకు బడి జీతం ముదరా

క్రొత్త పథకం అమలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 14

నెలకు రూ. 600/-లకు మించకుండా జీతమువచ్చే జూనియర్ కమీషన్డు ఆఫీసర్లు ఇతర హోదాలకుచెందిన సైనికోద్యోగుల పిల్లల బడి జీతాలు ముదరా ఇచ్చేదుకు క్రొత్త పథకము ఒకటి అమలు జరగుతుంది. పై తరగతుల సైనికోద్యోగులతో కలిసి ఉంటూ మాధ్యమిక, ఉన్నత, ఉన్నత సెకండరీ పాఠశాలలలో చదువుకొంటున్న పిల్లల విషయములో ఈ సౌకర్యం కల్పించబడింది. నౌకా, వైమానిక దళాలకు చెందిన ఉద్యోగుల పిల్లలకు కూడా ఇట్టి సౌకర్యము కల్పించే విషయము ప్రభుత్వం పరిశీలిస్తున్నది. ఈ క్రొత్త పథకము 1964 మే 1వ తేదీనుంచి అమలులోకి వచ్చినట్లుగా పరిగణింపబడుతుంది.

వర్ధమాన దేశాలు ఆహారోత్పత్తిని ఎక్కువ చెయ్యాలి

ప్రపంచ ఆహార వ్యవసాయసంస్థ డైరెక్టర్ జనరల్ హితవు

లండన్, ఫిబ్రవరి 14

వర్ధమాన దేశాలు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారము అధికాహారోత్పత్తి; పరిశ్రమలను ఎక్కువ చేయడం కాదని ఆహార వ్యవసాయ సంస్థ డైరెక్టర్ జనరల్ డా॥ బి. ఆర్. సేన్ ప్రతికా విలేఖరుల సమావేశంలో మొన్న ఇక్కడ అన్నారు.

విదేశీ అభ్యున్నతిశాఖ మంత్రిణి శ్రీమతి భార్గవా కాజిల్ ఆహ్వానంపై డా॥ సేన్ బిటన్‌లో ఎనిమిది రోజులుంటారు. వర్ధమాన దేశాల సహాయ సమస్యలన్నింటినీ చూచే నిమిత్తం బిటన్‌లో ఒకే ఒక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయడము చాలా దూరదృష్టితో చేసిన పని అని డా॥ సేన్ ప్రశంసించారు.

త్వరత్వరగా జనాభా పెరిగిపోతున్న సంగతిని ప్రస్తావించి, ఈ కారణంగా ఆహార వ్యవసాయ సంస్థ చేయవలసిన పని ఇంకా క్లిష్టతరమైనదన్నారు.

ఆకలి నుంచి విముక్తి ఉద్యమములో బిటన్ నిర్వహిస్తున్నపాత్ర ప్రశంసనీయమన్నారు డా॥ సేన్.

సోవియట్ రష్యాలో పార్లమెంటు సభ్యుల బాధ్యతలు

మాస్కో, ఫిబ్రవరి 14

సోవియట్ పార్లమెంటు సభ్యులు ఎవరికిబాధ్యులైవుంటారు? ట్రిబ్యూన్ గోర్నయా పట్టల మిల్లులో నేతపని చేస్తూ సుప్రీమ్ సోవియటు ప్రతినిధి, అధ్యక్షవర్గసభ్యురాలు అయిన దర్యా స్మిర్నోవాను యీ ప్రశ్న అడిగాము. ఆమె చెప్పిన జవాబు ఇది.

"నేను సుప్రీమ్ సోవియట్ ప్రతినిధిగా ఎన్నిక అయిన 14 వ నెలరు జిల్లాలో ఇటీవల ఓటర్ల సమావేశము ఒకటి జరిగింది, నా కార్యకలాపాలను గురించి నా ఓటర్లకు నేను సంవత్సరానికి రెండుసార్లు నివేదించాలి. మొన్న జరిగినది తొలి సమావేశం.

"ఎన్నికలలో ఓటర్లు నాపైన వుంచిన బాధ్యతలను నేను యెలా నిర్వర్తించానో ఆ సమావేశం చర్చించింది

"ఆ సమావేశములో పాల్గొన్న వారందరూ నన్ను బాగా యెరిగున్నవారే అమిల్లులో నేను 25 సంవత్సరాలనుంచి పనిచేస్తున్నాను. అయినా దానికి యీ పనికి సంబంధంలేదు. లేకపోగా, నా సహచర కార్మికులందరికీ నేను మరిత యెక్కువ బాధ్యతలు భావించుకున్నాను. ఓటర్లు నాపైన వుంచిన విశ్వాసాన్ని నేను నిలుపుకున్నానని ఆ సమావేశం తీర్మానించినప్పుడు నాకెంతో ఆనందమూ ఉపశమనమూ కలిగాయి

"ప్రజలతో సన్నిహిత సంబంధము పెట్టుకోడానికే నేను ఎల్లప్పుడూ ప్రయత్నిస్తాను ఉపయోగకరమైన ప్రతిపాదనలేవచ్చినా దానిని అమలు జరపడానికి ప్రయత్నిస్తాను. వ్యాయామైన ఫిర్యాదులు వచ్చినప్పుడు వాటి కారణాలను సరిదిద్దుకుంటాను. అయినప్పటికీ ఒక్కొక్కప్పుడు నేను సిగ్గుపడవలసి వస్తుంది. 6 నెలల క్రిత, మా నియోజక వర్గ లోని ఓటర్లు ఒక కొత్త కిండర్ గార్టెన్ ను త్వరగా నిర్మించేటట్లు చూడుమని నాకుచెప్పారు అనుని నేను చేపట్టాను. కాని త్వరగా జరిగేటట్లు చేయలేక పోయాను. నిర్మాణము ఆలస్యము అయింది దానికి మా నియోజకవర్గంలోని స్త్రీలు నన్ను విమర్శించారు. మరో ఓటర్ల సమావేశం జరిగేలోగా అది పూర్తికాకపోతే ఊరుకోమని హెచ్చరించారు.

'తమ అజ్ఞలను పాటించక పోతే ఓటర్లు అప్రతినిధిని తొలగించవచ్చునని మాదేశపు శాసనములో ఉంది ఇది లాంఛనం కోసం చేసిన శాసనం కాదు ఇటీవల ఉజ్బెక్ రిపబ్లిక్ సుప్రీమ్ సోవియట్ సభ్యులయిన యల్దాచేవ్ అనే ప్రతినిధి, కైలోరవ్యన్ రిపబ్లికు సుప్రీం సోవియట్ సభ్యుడయిన బదాత్ హానోవ్ అనేప్రతినిధి తమకార్యాలను సరిగా నిర్వర్తించడంకు తొలగించబడినారు కాము ప్రజాసేవకులమనే మహత్తర బాధ్యతను మరువ కుండిరి గర్వస్థులుగా తయారయారు. మా పార్లమెంటు అలాంటి సభ్యులను సహించదు'.

క్రీడారంగం

ఇండియా-ఇరాన్ డేవిస్ కప్ పోటీలు

కలకత్తా, ఫిబ్రవరి 14

ఇండియా-ఇరాన్ మూడు మడలము డేవిస్‌కప్ పోటీలు అబాదాన్‌లో ఫిబ్రవరి 19,20,21 వ తేదీలలో జరుగనున్న అఖిల భారత లాన్ టెన్నిస్ సంఘ కార్యదర్శి శ్రీ సమరేంద్ర మిశ్రా తెలియజేశారు. ఈపోటీలలో పాల్గొనే భారత ఆటగాళ్లు ప్రేమ్‌జిత్ లాల్ (కెప్టెన్) జయదీప్ ముఖర్జీ, శివప్రసాద్ మిశ్రా) ఫిబ్రవరి 19వ తేదీన ఢిల్లీనుంచి అబదాన్‌కు బయలుదేరుతారు.

పాకిస్తాన్-చియల్సాంగ్ జట్లకుమధ్య జరిగే పోటీలు లోగడ ప్రకటించినట్లు కైరాన్‌లో కాక కౌలాలంపూర్‌లో నిర్వహించబడతాయని కూడా శ్రీ మిశ్రా వెల్లడించారు.

జాతీయ బిలియర్డ్సు ఛాంపియన్‌షిప్

ఫయినల్స్‌కు జోన్స్ చేరిక

అహ్మదాబాద్, ఫిబ్ర 14

ఇక్కడ జరిగిన జాతీయఎమెచూర్ బిలియర్డ్సు ఛాంపియన్ షిప్ సెమీ ఫయినల్స్‌లో ప్రపంచ ఛాంపియన్ విల్సన్ జోన్స్, మైసూరు ఛాంపియన్ టి.ఏ. సెల్వరాజ్‌ను 2868-885 పాయింట్లతో ఓడించాడు.

మరో సెమీఫయినల్ పోటీమైకేల్ ఫెర్రీరా, ఎం.కె.ఎం. లఫీర్‌కు మధ్య జరుగుతుంది. దీనిలో గెలుపొందే ఆటగానితో జోన్సు ఫయినల్స్‌లో పోటీ చేస్తాడు

ఈస్టుకోస్టు టెన్నిస్ టోర్నమెంటు

విజయవాడ, ఫిబ్ర 14

ఇక్కడ ఆంధ్రా జింఖానా మైదానములో జరుగుతున్న ఈస్టుకోస్టు టెన్నిస్ టోర్నమెంటు పురుషుల సింగిల్స్‌ఫయినల్స్‌కు రామి వెంకటేశన్, ఏ.కె. ఉదయ్‌కుమార్‌లు చేరుకున్నారు. ఒక సెమీఫయినల్స్మ్యాచ్‌లో వెంకటేశన్ కె.వి సత్యనారాయణను 6-0, 6-8 స్కోరుతో ఓడించగా మరో సెమీఫయినల్స్‌లో ఉదయకుమార్, సి. రామచంద్రరావును 8-6, 7-5 స్కోరుతో ఓడించాడు.

జూనియర్స్ సెమీఫయినల్స్ పోటీలలో సి.జి.కె. భూపతి అనంతదమినన్ పై గెలుపొందగా (స్కోరు; 6-0, 6-0) శ్రీనివాస రావు జాన్ కోటయ్యపై విజయం పొందారు (స్కోరు:6 2,6-3).

పురుషుల డబుల్సు సెమీఫయినల్సులో ఉదయ కుమార్, రామి వెంకటేశన్‌లు కె. గోపాలరావు, హర్షవర్ధన్‌లను 6-2,6-4 స్కోరుతో ఓడించారు.

వెటరన్స్ డబుల్సులో కావనయ్య రామకృష్ణరావులు జి. హనుమంత నాయుడు, డా. రంగారావులను, విక్టర్ జె. పామ్యుల్, నరసింగరావులు సి. చక్రవర్తి, పి. రామారావులను ఓడించారు.

జాతీయ రెజ్లింగ్ ఛాంపియన్ షిప్

సర్వీసెస్‌కు 10 వ పర్యాయం లభ్యం

కొల్హాపూర్, ఫిబ్ర 14

ఇక్కడ జరిగిన జాతీయ రెజ్లింగ్ ఛాంపియన్ షిప్ పోటీలలో సర్వీసెస్ వరుసగా పదవ పర్యాయం ప్రథమ స్థానం పొందింది. పంజాబుకు మళ్ళీ ద్వితీయ స్థానం లభించింది. ఆతరువాతి స్థానం రైల్వేస్‌కి. కాగా చతుర్థ స్థానాన్ని మహారాష్ట్ర, ఢిల్లీలు సమంగా అక్రమించాయి.

మిడిల్ వెయిట్ పోటీలో టోక్యో ఒలంపిక్స్‌లో ఇండియాను ప్రాతినిధ్యం వహించిన జీవన్ సింగ్ జాతీయ ఛాంపియన్ షిప్‌ను దక్కించుకున్నాడు.

బాంటమ్ వెయిట్ పోటీలో ఒలంపియన్ బసబర్ రోషన్ లాల్ (పంజాబు) చే ఓడించబడి రెండవస్థానం పొందాడు.

సర్వీసెస్ ఆటగాళ్లు వాలుగు పోటీలలో ప్రథమ బహుమతులు గెలుచుకోగా పంజాబు క్రీడాకారులు రెండు మొదటి బహుమానాలు గెలిచారు. మొత్తంమీద వెయిట్ పోటీలో మహారాష్ట్ర ప్రథమంగా నిలిచింది.

ఆంధ్ర చదరంగం సంఘం నూతన కార్యవర్గం

విజయవాడ, ఫిబ్ర 14

ఇక్కడ ఆంధ్రా జింఖానా క్లబ్బులో జరిగిన ఆంధ్రరాష్ట్ర చదరంగంసంఘం సర్వసభ్య సమావేశంలో నూతన సంవత్సరానికి దిగువ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు:

శ్రీ ఎం.ఆర్. అప్పారావు - అధ్యక్షుడు; డా॥ సి పూర్ణచంద్రరావు- ఉపాధ్యక్షుడు; శ్రీ కె. శ్రీరామమూర్తి - కార్యదర్శి; శ్రీ జి.కుటుంబరావు- సంయుక్త కార్యదర్శి; శ్రీయుతులు కె. నాగభూషణరావు, కె జగన్నాథాచారి, టి.ఎల్. నరసింహారావు, వి.జి కె. మూర్తి, పి.ఆర్. శాస్త్రి- కార్యవర్గ సభ్యులు

మీర్ అక్బర్ అలీఖాన్ అభినందనోత్సవం

హైదరాబాదు, ఫిబ్రవరి 14

పార్లమెంటు సభ్యుడు శ్రీ మీర్ అక్బర్ అలీఖాన్ "పద్మభూషణ్" బిరుదు పొందిన సందర్భమున స్థానిక జవహర్‌లాల్ నెహ్రూ పబ్లిక్ లైబ్రరీ పాలకవర్గ సభ్యులు, ఉపాధ్యాయ వర్గము, విద్యార్థులు నిన్న అభినందనోత్సవము జరిపారు

శ్రీ అక్బర్ అలీఖాన్ ఉదారతతో 50,000 రూపాయలు విరాళాన్ని ఏడు ఎకరాల స్థలాన్నికూడా ఇచ్చి స్వర్ణోత్సవ ప్రథాని 67 జన్మదినోత్సవమున ఈ పబ్లిక్ లైబ్రరీని 1956 సంవత్సరమున స్థాపించారు.

పబ్లిక్ లైబ్రరీ పాలకవర్గార్థ్యక్షుడు, పార్లమెంటు సభ్యుడు డా॥ జి. ఎస్. మెల్కోటే విద్యార్థులను శ్రీ అక్బరు అలీఖాన్ దృష్టాంతాన్ని అనుకరించమని ఉత్సాహపరిచారు. శ్రీ అక్బర్ అలీఖాన్ తమ ప్రసంగములో విద్యార్థులను ఎల్లపుడూ మాతృభూమి శ్రేయస్సునే కోరాలని, ప్రాంతీయ తదితర విచ్ఛిన్నకర అభిమానాలు పెంచుకోకూడదని ఉపదేశించారు.

ప్రిన్సిపాలు శ్రీ అబ్దుల్ ఖయ్యూం ఖాన్ ముఖ్య అతిథి జీవిత చరిత్ర గురించి మాట్లాడారు.

కర్నూలు జిల్లాలో మద్యపాన నిషేధమునకు కృషి

కర్నూలు, ఫిబ్రవరి 14

కర్నూలు జిల్లాలో మద్యనిషేధము ఉండినప్పటికీ ఈశాఖ ఉద్యోగులు మరి తదితరులు కృషిచేసినచే సంపూర్ణముగా ఈ నిషేధము అమలులో ఉండగలదు.

గత అక్టోబరు నెల 23, 24, 25 తేదీలలో కర్నూలుజిల్లా గిద్దలూరులో జరిగిన రాష్ట్రమద్య నిషేధ ద్వితీయ మహాసభలలో పాల్గొన్న సాధు సజ్జన్యం. విడతల రంగారెడ్డి మాజీ మంత్రి, రాష్ట్రమంత్రులు యం. ఆర్. అప్పారావు, తోట రామస్వామి, రాష్ట్ర ప్రొహిబిషన్ కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి బి. సి హెచ్. రంగారెడ్డి, జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు పి.తిమ్మారెడ్డి, మాజీ శాసన సభ్యుడు ఎం. వి. సుబ్బారెడ్డి తదితర పెద్దల సలహాలను పురస్కరించుకొని కర్నూలు జిల్లా నిషాబంద్ సమితి సభ్యులు కార్యకర్తలు కృషి చేయుచున్నారు.

"మైల్వారములో హరికథా కాలక్షేపము"

మైల్వారం, ఫిబ్రవరి 14

కాండూర్ తాలూకా మైల్వారం గ్రామ పాండురంగదేవాలయములో 30-1-1965 నుండి 5 పూర్ణరామాయణము సారికథాకాలక్షేపం జరిగినది.

తేది 8-2-1965 రోజున ఈ హరికథా కాలక్షేపము సమాప్తమయినది. రాత్రి 9 గంటలకు శ్రీరామపట్టాభిషేకము రామ విగ్రహమును రంగురంగుల తోరణములతో అలంకరించబడిన మంటపంలోనుండి ప్రతిష్ఠించుట జరిగినది. పండిత శివశంకరశర్మ మరియు పండిత విఠల్ దాస్‌గారు రామాయణ కథను సంపూర్ణంగావించిరి. గ్రామములోని మరియు సమీప గ్రామాలనుండి కనీసము 7,8 వందల ప్రజలు హరికథా కాలక్షేపమునకు హాజరైరి. శ్రీ బి. సాయప్ప మరియు అనంతరావు జోషిగారు దేవాలయము అభివృద్ధి విషయము చర్చించిరి. 9-2-1965 తేదీన ఉదయం 10గంటల నుండి పేద ప్రజలకు 'అన్నసంతర్పణ' జరుపబడినది. (స్వ.వి.)

ఆర్.టి.సి. అధ్యక్షుని పర్యటన

హైదరాబాద్, ఫిబ్రవరి 14

రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో ఉన్న రోడ్డురవాణా సంస్థల కార్యకలాపాలను తుణ్ణముగా పరిశీలించడానికి సంస్థ అధ్యక్షుడు శ్రీ వి. బి. రాజు కొద్దిరోజుల్లో విస్తృతంగా పర్యటన జరుపగలరు.

నగరంలోను, ఇతర డిపోట్లను బస్సు డిపోలలో విడిభాగాలు కొరతవలన మూలపడియున్న పాత బెడ్ ఫోర్డు బస్సులను సాధ్యమైనంతత్వరలో తిరిగి నడుపుటకు కృషి జరుగగలదని సంస్థ అధికారులవలన తెలియుచున్నది.

కార్మికులు-యజమానుల మధ్య పరస్పర అవిశ్వాసం

తొలగితేనే ఉత్పత్తి హెచ్చింపు సాధ్యమని డా॥ మేల్కోటే వివరణ

హైదరాబాద్, ఫిబ్ర 14

ఉత్పత్తిని పెంచడానికి పనివారలు మరియు పరిశ్రమల మేనేజిమెంటు మధ్య పరస్పర అవిశ్వాసం కుండ గూడదని అఖిల భారత జాతీయ ట్రేడు యూనియన్ కాంగ్రెసు అధ్యక్షులు డా. జి. యస్. మేల్కోటే ఇక్కడ పేర్కొన్నారు.

అధికోత్పత్తి సాధనకు సంబంధించిన గోష్ఠికి అధ్యక్షతవహిస్తూ డా॥ మేల్కోటే తమ ప్రయోజనాలకు మేనేజిమెంటు వారి చేతులలో భద్రతకలదని కార్మికులు ఎప్పుడు గూడా విశ్వసించవలేదని మేనేజిమెంటు వారు గూడా కార్మికులు తాము చేయగలిగినంతగా ఉత్పత్తిని పెంచడంలేదని భావిస్తుంటారని ఈ పరస్పర అవిశ్వాసం తొలగనంత కాలం ఉత్పత్తి హెచ్చి పుసాధ్యం కాదన్నారు. పరిశ్రమల నిర్వహణలో కార్మికులు పాల్గొనాలనే సూత్రం ఆమోదించబడినా మనదేశంలోని భారీ మరియు మధ్య రకం పరిశ్రమలు నలుబది వేలలో ఏ పరిశ్రమలోనోకూడ అంటా ఈసూత్రం అమలుపరచబడలేదని డా. మేల్కోటే అన్నారు.

మన దేశంలో ముడిసరుకులు, కార్మికులు చౌకగా లభ్యమవుతున్నా ఉత్పత్తి వ్యయం యితర దేశాలలో కన్నా అధికముగా ఉన్నందుకు డా॥ మేల్కోటే ఆశ్చర్యాన్ని వ్యక్తంచేశారు. పరిశ్రమలు గడించే లాభాలలో భారతీయ కార్మికులకు లభించాల్సినవాటా లభించడం లేదన్నారు వీరు. మనదేశంలో విదేశీయులు నడిపే పరిశ్రమలందు వేతనాలు మరియు వసతులలో చాలా వ్యత్యాసాలున్నాయన్నారు. ఉత్పత్తిని హెచ్చించడానికి కార్మికులలో సంతృప్తిని పాదిగొలపడం అవసరమని అన్నారు.

తొలుత ఆంధ్రప్రదేశ్ రోడ్ ట్రాన్స్పోర్టు కార్పొరేషన్ చైర్మన్ శ్రీ వి.వి. రావు ప్రసంగిస్తూ మేనేజిమెంటు మరియు వర్కర్లు మధ్య ఎట్టి పారిశ్రామిక సంస్థలలోనైనా సామరస్యసంబంధాలు ఉండాలని అన్నారు. యజమానులు కార్మికులు అనే దృక్పథములో మార్పురావాలని కోరారు.

మలేసియాతో సంప్రదింపులకు ఇండోనీషియా సిద్ధమే

డా॥ సుబాంద్రియో ప్రకటన

టోకియో, ఫిబ్రవరి 14

ఏ స్థాయిలోనైనా మలేసియాతో సంప్రదింపులు జరపటానికి తమదేశము సిద్ధంగా నున్నదని ఇండోనీషియా విదేశాంగమంత్రి డా॥ సుబాంద్రియో ఆసాను ప్రధాని శ్రీ ఇసాకోసాటోతో జరిపిన చర్చలలో తెలియపరచినట్లు అధికార వర్గాల ద్వారా తెలియుచున్నది.

మలేసియా సమస్యా పరిష్కారము శాంతియుతముగా సాధించుటకై తగిన వాతావరణము సృష్టింపబడటానికి చర్యలు పొరుగు దేశాలవి, కాని సంప్రదింపులను తిరిగి కొనసాగించుటకు ఎటువంటి షరతులు ముందుగా ఉండరాదని, ఆయన స్పష్టీకరించినట్లు తెలియుచున్నది.

టోకియోలో గత జూన్‌లో విరమింపబడిన సంప్రదింపులు తిరిగి కొనసాగించడానికి మలేసియా ప్రభుత్వం బోర్నియో ప్రాంతమునుండి ఇండోనీషియాకు చెందిన గెరిల్లాలు వైదొలగాలని, మలేషియా భూభాగముపై వలంటీర్లు దాడులు అపబడాని కోరియున్నది.

చైనా- ఇండోనీషియాల మధ్య ఒప్పందం లేదు

కమ్యూనిస్టు చైనా- ఇండోనీషియాల మధ్య ఎటువంటి ఒప్పందము, రహస్యముగా కాని బహిరంగముగా కాని కుదుర్చుకోబడలేదని, సైనిక ఒప్పందముకూడ ఏదీ జరగలేదని నేడు ఉదయము ఇక్కడ విలేఖరులగోష్ఠిలో ఇండోనీషియా విదేశాంగమంత్రి డా॥ సుబాంద్రియో స్పష్టపరిచారు.

ఇండోనీషియా ముట్టడింప బడిన పక్షములో చైనా సైనిక సహాయము చేయగలదని చైనా ప్రధాని చేసిన ప్రకటన ఆయన తమంతకుతామే చేశారని, బ్రిటిష్ సైన్య సమీకరణకు పరిశూరగల సైన్య సమీకరణ ఇండోనీషియా సరిహద్దు ప్రాంతాలలో చేసియున్నదని, వివాద పరిష్కారానికై శాంతియుత మార్గాలను అన్వేషిస్తున్నప్పటికీ తమ గెరిల్లాలను మలేషియా ప్రాంతము నుండి వైదొలగించదని ఆయన వెల్లడించారు.

బయట్రాం పరిస్థితిలో అయటి శక్తుల కోర్కెము స్పష్టముగా కన్పిస్తున్నదని, ఆసియా ప్రజలను వారి సమస్యలను వారినే పరిష్కరించుకోనివ్వాలని, ఆఫ్రోఆసియా సమావేశములో రష్యా, మలేషియాలు పాల్గొనే విషయముపై ఆఫ్రోఆసియా విదేశాంగమంత్రులు నిర్ణయించలరని డా॥ సుబాంద్రియో తెలిపారు.

ఆఫ్రికన్ కుటుంబంపథ

జోంబా, మాలావి, ఫిబ్రవరి 14

ఇక్కడి ఉత్తరంగా 120 మైళ్లలో నున్న ఫోర్టు జాన్‌స్టన్‌లోని పోలీసు, పోస్టులు కార్యాలయాలను రెండు వందలమంది నిన్న ఉరయము ముట్టడించి ఒక ఆఫ్రికన్ పోలీసు ఇనస్పెక్టరు భార్యను బిడ్డను చంపి వేసినట్లు ప్రధాన మంత్రి డా॥ హేస్టింగ్సుబండా కార్యాలయమును డి అధికార ప్రకటన తెలుపబడింది.

మొన్నరాత్రి అఖరు జాములో ఈగుంపు కార్యాలయాలలో చొరబడి ధ్వంసము చేశారని, ఇప్పుడు సైనిక దళాలు పరిస్థితిని ప్రశాంతముగ ఉంచుతున్నాయని, మాలావి ప్రత్యేక పోలీసులు ఈ విషయములో దర్యాప్తులు చేస్తున్నారని ఈ ప్రకటనలో తెలుపబడినది.

డోన్ నియోజక వర్గం

కర్నూలు, ఫిబ్ర 14

కరూలుకిల్లా డోన్ బై-ఎలెక్షను నేడే పోలింగు. దాదాపు పోలింగు కేంద్రాలు 77వున్నవి. ఇంకా తేకచెర్ల, ప్యాపలి, డోన్, వెల్దుర్తి గ్రామాలలో స్త్రీలకు కూడా ప్రత్యేకంగా పోలింగుబూత్‌లు కలవు. నేడుఉదయమునుండి పోలింగుబూత్‌ల దగ్గర అప్పుడే చాలమంది ఓటర్లు "క్యూ"లో నిలబడివున్నారు కాంగ్రెసు పార్టీ అభ్యర్థికి వాతావరణం చాలా బాగున్నది.

పానుగంటి శతతమ జయంతి ఉత్సవాలు

హైదరాబాదు, ఫిబ్ర 14

ప్రముఖ సాహితీవేత్త, "సాక్షి" వ్యాసకర్త స్వర్గీయ పానుగంటి లక్ష్మీనరసింహారావు శతతమ జయంత్యుత్సవములు ఫిబ్రవరి 16వ తేదీన సాయంత్రం హిమాయత్ నగర్‌లోని ఆంధ్రప్రదేశ్ సంగీతనాటక అకాడమీ భవనములో బహిరంగసభతో ప్రారంభింపబడగలవు.

అదేరోజు ఉదయము రవీంద్రభారతిలో శతతమ జయంత్యుత్సవ కమిటీ ప్రథమ సమావేశము జరుగగలదు.

డోన్ అమలాపురం ఉప ఎన్నికలు

కాంగ్రెస్ అభ్యర్థులు గెలువగలరని ముఖ్యమంత్రి ప్రకటన

(గోలకొండపత్రిక విలేఖరి)

కర్నూలు, ఫిబ్ర 14

'డోన్, అమలాపురం బై ఎలెక్షనులో తప్పకుండా కాంగ్రెస్ అభ్యర్థుల విజయము తథ్యమని' మొన్న ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానంద రెడ్డి వెల్దుర్తి గ్రామములో ఎన్నికల బహిరంగ సభలో తెల్పారు.

మాజీ మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి అధ్యక్షత వహించారు.

తర్వాత ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ అన్నారు.

ఆంధ్ర పదేశ్ ప్రభుత్వము చతుర్థ పణాళికలో దాదాపు రు. 200కోట్లు విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి సంవత్సరాయి తేటాయించుటకు సంకల్పించినది. అంతేగాకుండా వ్యవసాయాభివృద్ధికి గాను ప్రతిజిల్లాలో 25 గ్రామాల ప్రకారం రాష్ట్రంలో 2 వేల గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయుటకు నిశ్చయించినాము. శ్రీశైలంప్రాజెక్టు పథకానికి ప్రతి సంవత్సరం రు. 600 లక్షల ప్రకారం పెట్టుబడి పెట్టాలి కనుగిరిచేతోపలరు. 60 కోట్లు ఖర్చు పెట్టాలనుకొన్నాము.

ఆంధ్ర రాష్ట్రంలోలో వ్యవసాయాభివృద్ధికేగాక పారిశ్రామికరంగాన కూడా అభివృద్ధి చేసేందుకు తీవ్ర కృషి జరుగుచున్నది. ఆవర ఉత్పత్తి కయి తీసుకోవలసిన చర్యలు తీసుకొంటున్నాము. మొన్న న్యూఢిల్లీలో జరిగిన ముఖ్యమంత్రుల సమావేశములో నేను మాట్లాడుతూ ముఖ్యంగా ఆహారకొరత తీరాలంటే పండించే పంటలకు పీడ పురుగుల నివారణకై శక్తివంతమైన పురుగుమందులు వాడవలసి వస్తే ఆహార కొరత తీరుతుంది. ఇతర రాష్ట్రాలకంటే మన రాష్ట్రం కొంత మెరుగుగా వున్నది. ఆమెరికా నుండి వచ్చే గోధుమలు మనదేశానికి దిగుమతి కావడానికి కొంతఆలస్యము జరిగినది. కారణమేమ టే అమెరికాలోని హార్బరులోని కార్మికులు సమ్మె చేయడంవలన 7వేల టన్నులకు బదులు 4 వేల టన్నులే దిగుమతి అయినది.

తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో జరుగుచున్న అభివృద్ధి పథకాలను గురించి ప్రసంగిస్తూ శ్రీ బ్రహ్మానందరెడ్డి ఇలా అన్నారు.

"కేంద్రం నుండి నాకార్యక్రమానికి అదనముగా రు. 18 కోట్లు, శ్రీశైల జలవిద్యుచ్ఛక్తి ప్రాజెక్టుకు అదనముగా రు. 8 కోట్లు తుంగభద్ర ఎగువ కాలువ పథకానికి అదనముగా రు. 8 కోట్లు కేటాయించడమే గాక ప్రత్యేకరైల్వేజోను సెంట్రల్ బ్యాంకు కేంద్రము ను స్థాపించగలిగినాము. అంతేకాదు విద్యా విషయంలో బాలికలతోపాటు వచ్చే సంవత్సరముంచి కాలురకు కూడా స్కూలు ఫైనలు వరకు ఉచితవిద్యా సౌకర్యాలు కలుగజేస్తున్నాము.

ఆంధ్రప్రదేశ్‌లో ఉక్కు, ఇనుము ఫ్యాక్టరీ స్థాపనను గురించి ప్రస్తావిస్తూ ముఖ్యమంత్రి ఇలా అన్నారు;

"కేంద్రమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి సహాయంవల్ల మన రాష్ట్రములో ఉక్కు కర్మాగారాన్ని స్థాపించితే దాదాపు రు. 250 కోట్ల పెట్టుబడితో వేలమందికి మనం వృత్తి కల్పించినవారమవుతామని తీవ్రంగా ప్రయత్నాలు జరుగుచున్నవి.

తర్వాత డోన్ ఉపఎన్నికనుగురించి మాట్లాడుతూ ఇలా అన్నారు:

"గత సాధారణ ఎన్నికలలో శ్రీ నీలం సంజీవరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెల్పించిన ఈ నియోజక వోటర్లు ఇప్పుడు ఇంకా యెక్కువ వోట్లు వ

అనుబంధ కళాశాలలకు ప్రభుత్వ గ్రాంటులు

లోపాల సవరించవలసినదిగా ప్రభుత్వాన్ని కోరాలని సూచన

హైదరాబాదు, ఫిబ్ర 14

అనుబంధ కళాశాలలకు గ్రాంటు విషయమై కమిటీలోని శాసన, తదితర సభ్యులు సూచించిన విధానము అమలుపరచబడుచున్న రీతిలో తమకేమీ బాధ్యతలేదని, తమ సూచనలకివ్వబడిన అర్థము అనుబంధ కళాశాలలకు ప్రయోజనకారిగా లేదన్న సంగతి దురదృష్టకరమని ఉస్మానియా విశ్వవిద్యాలయము వైస్ ఛాన్సలరు రాజా డి.యస్. రెడ్డి నిన్న ఒక్కడ జరిగిన వివేకవర్ధిని కళాశాల విద్యార్థి సమముగిసిపు సమావేశంలో నొక్కి వక్కాణించారు.

ఈ విషయములో అనుబంధ కళాశాలల ప్రిన్సిపాలందరూకలసి సంయుక్తగా ప్రభుత్వాన్ని లోపాలు సవరించమని కోరుతూ నివేదిక సమర్పించాలని ఆయన సూచించారు.

కళాశాల ప్రిన్సిపాల్ రాక్టరు సాల్వాలేర్ వైస్ ఛాన్సలరు తమ కళాశాలను ప్రథమంగా సందర్శించినందుకు హర్షము వెలిబుచ్చారు. విద్యార్థి సంఘాధ్యక్షుడు శ్రీ వి.యల్. నారాయణ అతిథులకు స్వాగతమిచ్చారు. కార్యదర్శి శ్రీ ఎ. రామమోహనరావు వార్షిక నివేదిక సమర్పించారు వైస్ ఛాన్సలరు తదుపరి బహుమతులు పంచిపెట్టారు.

పానుగంటి లక్ష్మీనరసింహారావుగారి శతవార్షిక జయంత్యుత్సవాలు

నవ్యాంధ్రవాఙ్మయంలో ఒక శాశ్వత స్థానం సంపాదించుకొనిన స్వర్గీయ పానుగంటివారి శతవార్షిక జయంత్యుత్సవాలు ఈ నెల 16 న ఆరంభమౌతున్నాయి.

పంతులుగారు రక్తాక్షి సంవత్సర మాఘబహుళ పాడ్యమినాడు అనగా 11-2-1865 న జన్మించారు. వారి జన్మస్థలం రామచంద్రపురం. వారి నగరం వీరితల్లి రత్నమాంబ, తండ్రి వెంకటరమణయ్యగారు-గొప్ప ఆయుర్వేద వైద్యులు- రాజమండ్రిలో వైద్యంచేస్తూ ఉండేవారు. పంతులుగారి బాల్యము, విద్యాభ్యాసం రాజమండ్రిలో గడిచినవి. 1884 లో మెట్రిక్, 1886 ఇంటరు, 18 8లో బి.ఎ. పరీక్షలలో మొదటితరగతిలో ఉత్తీర్ణులయినారు.

పానుగంటివారి ఉద్యోగదశ పెద్దాపురం హైస్కూలులో మొదటి అసిస్టెంటు ఉపాధ్యాయుడుగా ఆరంభమైంది. కొద్దికాలము అయిన తర్వాత ఆయన ఒక సంపన్నగృహంలో ప్రయివేటు ట్యూటరుగా ఉన్నారు. ఆ తరువాత ఆయన లక్ష్మీనరసాపురం ఎస్టేటు అమీందారిణి చెల్లాయమ్మా రావుగారివద్ది దివానుగా ఆరేడేండ్లు పనిచేశారు. ఆ కాలములోనే ఆయన పిఠాపురం నివాసిఅయినారు. లక్ష్మీనరసాపురం ఎస్టేటులో దివానుగా మానివేశాక కొంతకాలం నిరుద్యోగిగా ఉండి 1910ప్రాంతంలో 15 మాసాల పాటు బళ్లారి జిల్లా అనెగొందిలో ఎస్టేటుదివాను అయినారు. ఆ పిదప ఉర్లాములో కూడా కొంతకాలం దివానుగా ఉన్నారు.

పిఠాపురం మహారాజా స్వర్గీయ సూర్యారావు బహద్దూరువారితో పానుగంటివారికి 1905 నుండి పరిచయము వున్నది. 1918 లో మహారాజా వారిని ఆశ్రితుడుగాను 1914, 15లలో ఆస్థాన నాటక కవిగాను స్వీకరించారు. అప్పటి నుండి వారు పూర్తిగా రచనావ్యాసంగంలో నిమగ్నులై పిఠాపురంలో స్థిరపడిపోయారు.

పంతులుగారి రచనా వ్యాసంగం విద్యార్థిదశలోనే అంకురమైంది. తమ మిత్రులు, సహవిద్యార్థిఅయిన నుసర్ల అనంతరావుగారి శ్రీరామజననమనే నాటకములో ప్రస్తావన, ఒక దండకము ఆయన తొలి రచనగా లభిస్తున్నవి. విక్టోరియా మహారాణి పట్టాభిషేక మహోత్సవ పట్టోత్సవ సందర్భంలో 1897లో ఆయన ఒక ఆంగ్ల రచన చేశారు. ( ) అది ప్రస్తుతం లభ్యము కావటంలేదు.

కాగా 1899లో శ్రీ విష్ణునామమాలస్తోత్రము అనే 44 సీసపద్యాల పుస్తకంతో వారిసాహిత్య సృష్టికి శ్రీకారం జరిగి దని భావించవచ్చు. అది దెల్లాయమ్మరావుగారి కోరిక పై వ్రాసి యిచ్చినది, తర్వాతి సంవత్సరములో 1900వారి తొలి నాటకం నర్మదా పురుకుత్సీయం వెలువడింది. అనాటకం చూచిన విద్వత్కవులు ఆయనను ఆధునిక షేక్స్పియరు అని అభినవకాళిదాసు అభినందించి ప్రోత్సహించటంతో ఆయన నాటకకర్తగా కుదురుకున్నారు.

ఆయన వ్రాసిన నాటకాలు వరుసగా ఇవి:-

1. నర్మదా పురుకుత్సీయము 2. సారంగధర 3. ప్రచండ చాణక్యము 4. రాధాకృష్ణ 5. పట్టాభిషేకరాఘవము లేక పారుకాపట్టాభిషేకము 6. కోకిల 7. విజయరాఘవము 9. వనవాస రాఘవము 9. విప్రనారాయణ 10 బుద్ధలోధసుధ 11. వృద్ధవివాహము 12. కల్యాణరాఘవము 13. కంసవధము 14. ముద్రిక 15. పూర్ణిమ 16. సరస్వతి 17. విరమతి 18. చూడామణి 19. పద్మిని 20. మాలతీమాధవ 21. గుణవతి 22 మణిమాల 23. సరోజిని 24. శాక్యాయని 25. రాతి స్తంభము 26. విచిత్రవివాహము 27. రామరాజు 28. వరప్రేమ 29. చిన్న నాటకము (పేరు ఆయన పెట్టలేదు) 30. మనోమహిమము.

పంతులుగారి నాటకాల్లో-రామాయణ నాటకాలు రాధాకృష్ణ, విప్రనారాయణ, కంసవధము, సరస్వతి కోకిల ప్రసిద్ధములైనవి. పంతులుగారు నాటక రచనలో సిద్ధహస్తులు-ప్రాచ్య పాశ్చాత్యలక్షణ సమ్మేళనము ఆయన నాటకాల్లో కనిపిస్తుంది. తమకేనాటికయినా ఖ్యాతితెచ్చిపెట్టగలవి నాటకాలే అని స్వయంగా ఆయన అభిప్రాయపడ్డారు. పాత్రచిత్రణము, నాటకీయశిల్పము, రసోద్బుద్ధి, లోకనిరూపణము, సంభాషణచాతుర్యము-ఆయన నాటకాల్లో ప్రకటనీయంగా కన్పిస్తాయి.

పంతులుగారి నాటకాలలో రసము, ఇతివృత్తము మొదలయిన వాటిల్లో వైవిధ్యం ఎక్కువ. ఆయన శృంగార హాస్య, కరుణాది సకలరసములను ప్రతిభావంతంగా పోషించారు. దుఃఖాంతాలు, వాటిల్లోఉండే అవాంతర ఖేదాలు గల రూపకాలు ప్రాయట లో తెలుగులు అనేక ప్రయోగాలు విజయవంతముగా చేశారు.

పంతులుగారికి విశేష ప్రచారము తెచ్చిపెట్టినవి వారి సాంఘిక వ్యాసాలు, మొదట సుసర్ల లేఖాపత్రికలోను తరువాత ఆంధ్రపత్రిక పారస్యశానుబంధంలోను పానుగంటివారు సాంఘిక వ్యాసాలు ప్రకటించారు, సాంఘిక వ్యాసాల పథకం స్థూలముగా ఆంగ్ల భాషలోని స్పెక్టేటర్ పథకాన్ని అనుసరించింది. అయినా శిల్ప దృష్ట్యా సాంఘిక స్వతంత్రగ్రంథము. సంఘంలోని దురాచారాలపైన, దుష్టాభిరుచులపైన సాక్షిద్వారా ఆయన ధ్వజమెత్తారు. కందుకూరి వీరేశలింగం పంతులుగారి సంస్కరణోద్యమాన్ని పానుగంటి వారు తీవ్రతరంచేసి పటిష్ఠం చేశారు. కందుకూరి వీరేశలింగంగారి లక్ష్యము సంఘ సంస్కరణకాగా పానుగంటి వారు వ్యక్తిసంస్కరణ మీద కేంద్రీకరించారు. సాక్షి భావంలో రచనా శైలిలో ప్రక్రియలో నవ్యతను ప్రకటించింది. అట్టిగ్రంథం నభూతోనభవిష్యతి.

పానుగంటి వారి ప్రకీర్ణవ్యాసాలు, వారు అప్పుడప్పుడు వ్రాసిన ప్రతికార్యచనల సంపుటి, వారి ప్రహసనాలు ఒక సంపుటిగా హాస్యవల్లరి అనే పేరుతో ప్రకటింపబడినాయి.

పానుగంటివారు స్వస్థాన దేశ భాషాభిమాని. దేశీయతయెడ వారికి చాలా మక్కువ. వృథా అనుకరణలు మాని జాతీయత పెంపొందించుకోవాలని ఆయన హెచ్చరించారు. కాలం తెచ్చిపెట్టే మార్పులు జాగ్రత్తగా అర్థంచేసుకొని వీటి ఎంతవరకు ఆచరణీయమో గ్రహిస్తూ కొత్త పాతల మేలు కలయికను కొనసాగించాలని ఆయనఅభిలషించారు భావభాషాన్ని ఆయనగర్హించారు. గాంధీమహాత్ముని అవతారమూర్తిగా ప్రతిష్ఠించుకొమ్మని ఆయన ఉద్బోధించారు. జీవితముపైన మానవత్వంపైన ప్రగాఢ విశ్వాసము ప్రేమ ఆయన రచనల్లో ప్రధానముగా కనిపిస్తుంది. ఆస్తికబుద్ధితో వినయ వినమ్రుడై మానవుడు ఉత్కృష్టసాధన చెయ్యాలని ఆయన ఉపదేశించారు. సంకుచితతత్త్వాలను అధిగమించి సర్వాధికుడైన పరమేశ్వరుని లీలావిలాసాలను ప్రత్యక్షముగా చూడటమే అద్వైత మహత్త్వం. దానిని ఆయన తన రచనల్లో ప్రకటించారు.

జ్ఞానము అగమైన శక్తిని ముక్తిమార్గంగా పానుగంటివారు నిరూపించారు. ఉబుసుపోకకే కాకుండా ఒక దివ్యము, భవ్యము అయిన ఆదేశంతో ప్రయోజనార్థియై ఆయన రచన చేశారు. తెలుగువారును, సాహిత్యాన్ని కొత్తదనంతో అలంకరించి మాతృభాషా ఋణం తీర్చుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

పానుగంటివారు అసేతు హిమాచల విశ్వవాఙ్మయి. మహా మేధావి. మహానుభావుడు.

సాహిత్య రంగంలో- "అంతకు పూర్వమేనెలకొన్న సాహిత్యప్రక్రియలో తమ సృజనాత్మకశక్తిని తాండవింపజేసి కొత్తరూపాలు, కొత్త తేజం అవిష్కరించారు. ఆశయము, ఆచరణ కుతూహలము, శక్తి ప్రతిభ, వ్యుత్పత్తి పానుగంటి కవీంద్రునిలో సమన్వయం పొందినాయి. గద్యవాఙ్మయ సృష్టిలో, రూపక సాహిత్య సృష్టిలో హాస్యవాఙ్మయ సృష్టిలో నవ్యాంధ్రవాఙ్మయ చరిత్రంలో ఆయన విశిష్ట స్థానం అందుకున్న కళాకారుడు. ఆయన సాహిత్యం ఒక కొత్త సృష్టి.

పత్రికారంగం తమ తుది దశలో మానసికంగా అస్వస్థతకు గురియైనారు ఆర్థికలోపము, ఆరోగ్య లోపము ఆయనను పీడించాయి. తానుసేసిన కృషిని లోకం ఎంతవరకు గుర్తించింది. అని కూడా ఆయన బాధపడినట్లు తోస్తుంది. అపర శ్రీకాకుళేశ్వరుడై రాజస్థానంలో భోగాలనుభవించి తుదిరోజులలో మహారాజు పోషణకు దూరమై దారిద్ర్య బాధ అనుభవించి 1-1-1940న తెల్లవారుజామున ఆయన కాలధర్మం చెందారు.

1985లో ఆయన నవ్వి పిపూర్త్యుత్సవాలు పిఠాపురవాసులు జరిపారు. అవి అరగవలసినంత వైభవంగా జరగలేదు. పానుగంటివారి అభిమానులు ఆ ధ్యేయంతో అనేకులు ఉన్నారు పలు కారణాలు వారి సంస్మరణ సభలు జరిపి, వారి సాహిత్యసేవను మనసారా కొనియాడి ప్రయత్నాలు జరిగినవి. శతవార్షికజయంత్యుత్సవ సందర్భములో అగుదుకాయని ఆశిద్దాం.

— ...

హనుమకొండ కిరాణా వర్తకుల సంఘం

వరంగలు, ఫిబ్రవరి 14

హనుమకొండ కిరాణా, ఆహార ధాన్యాల వర్తకులు ఇటీవల జరిపిన సమావేశములో హనుమకొండకిరాణా వర్తకులసంఘము ఏర్పాటు కాబడినది. ఈక్రింది వారు కార్యవర్గానికి ఎన్నుకోబడ్డారు.

శ్రీ టి. కమలాకర రావు-అధ్యక్షుడు; శ్రీయుతులు ప్రేమనుళు దాసు, ప్రధుదయాళు ఉపాధ్యక్షులు; శ్రీ సత్ప్రకాశ్ అర్య- కార్యదర్శి; శ్రీయుతులు పి. వి. రమణ్ సుదర్శనము-సంయుక్త కార్యదర్శి; శ్రీ ఆర్. రమణయ్య-కోశాధికారి.

అగ్రగామి ప్రాంతాలలో సైనిక శకటాల సంరక్షణ కేంద్రాలు

సైనికశాఖ తన శాఖలకు శకటాల సంరక్షణకు అత్యధిక ప్రాధాన్యము యిస్తుంది. వాటి సంరక్షణ ఎల్లవేళలా అవసరమే. హిమాలయ పర్వతప్రాంతాలలోని అగ్రగామి ప్రాంతాలలోవున్న శకటాలు అత్యున్నత ప్రాంతాలలో, విపరీతమైన చలి ప్రాంతాలలోనూ పుండటమువల్ల వారి సంరక్షణకు ప్రత్యేకశ్రద్ధ అవసరమౌతుంది. అక్కడిగాలి లేకపోవడము వల్ల, అతిశీతల వాతావరణం అక్కడి మోటారుశకటాలు, ఇతర ఇంజన్లు మరుగుగా పనిచేయకపోవడంకద్దు, ప్రతి 2,500 అడుగులఎత్తుకూ, పీడన శక్తి చదరపు అంగుళానికి ఒకపౌను తగ్గిపోతుంది. అదువల్ల ఇంజన్లశక్తి కూడాతగ్గిపోతుంది. పన్నెండువేల అడుగుల ఎత్తునఉన్న ఇంజన్లు కాపుకము తక్కువ కావడంవల్ల త్వరగా పని చేయడం ప్రారంభించవు పైకరణాలన్నింటిల్లో అప్రాంతాలలో మోటారు శకటాలు నడపటం కడు భారంతో కూడినవని. వాటురోడ్లు సన్నటి మలుపులు వీటికితోడై మరింతశ్రమ కల్పిస్తాయి. అందువల్ల దుర్గమ ప్రాంతాలలో మోటారుశకటాలు సక్రమముగా పనిచేయాలంటే వాటిసంరక్షణ పట్ల ప్రత్యేకశ్రద్ధ వహించవల్సివున్నది. అగ్రగామి ప్రాంతాలలో సైనికశాఖ సకలహంగులుగల మోటారుశకటాల సంరక్షణ కేంద్రాలను నెలకొల్పుతున్నది. కేంద్రాలను నెలకొల్పకముందు ఆ శకటాల డ్రైవర్లు విశేషమైన శారీరక శ్రమకు లోనవుతూ వచ్చారు. ఇంతశ్రమపడ్డా సరైన ప్రమాణాలలో వారి సంరక్షణను నిర్వహించలేక పోయేవారు.

అగ్రగామి ప్రాంతాలలో కొండల మధ్యగల రోడ్లమీద శకటాలను నడపడమే విశేష శ్రమతోకూడిన వ్యవహారము. రోజంతా శకటాల్ని నడిపిన డ్రైవరు సాయంత్రం అయేసరికి అలసిపోయి, దానివారుసేతకుగాని, సంరక్షణకుగాని శ్రద్ధవహించలే పోతారు. ఆ శకటాలను నెలకొకసారి తు భపరిచి అన్నీ సరిగా అమర్చితే, అవి నిరాటంకముగా పనిచేసే డ్రైవర్లకు చాలావరకూ శ్రమ తగ్గిస్తాయి.

గూర్కు రంగంలో యిటీవల నెలకొల్పిన ఒక సంరక్షణ కేంద్రంలో అధునిక యంత్రపరికరాలన్నీ వున్నాయి. శకటాలను ఆ కేంద్రానికి తీసుకవచ్చి అక్కడి ప్రవీణులు అజ్ఞాయిపీ క్రిద డ్రైవర్లు వాటిని సరిచేసుకుంటారు శకటాలను కడగడం, శుభ్రంచేయడ, ఆకట్టెట్టడం. తైలాలుపోయడం, చిన్న చిన్నమరమ్మతులు చేసుకోడం-ఇవన్నీ ఆయనే నిర్వహిస్తారు.

ఆ కేంద్రంలో ఒక్కొక్కశకటాన్ని పరీక్షించి సిద్ధపరచడానికి 1న్నర లేక 2 గంటలకంటే ఎక్కువ పట్టదు. శకటాన్ని కడగడానికి అరగంట మిగతా పనికి 1 లేక 1న్నర గంటలు పడుతుంది. ఈ సౌకర్యాలు లేకపోతే వీటన్నిటికీ డ్రైవరు 5 నుంచి 8 గంటలు తీసుకుంటారు.

నగరంలో సనాతన ధర్మ సమ్మేళనం

హైదరాబాద్, ఫిబ్ర 14

ఫిబ్రవరి 21 వ తేదీ నుండి నగరములో సనాతన ధర్మ సమ్మేళనము హైదరాబాదు సనాతన ధర్మ సభ, తదితర సంస్థల సంయుక్త ఆధ్వర్యాన జరుగనున్నది.

పూరీ జగన్నాథము, జాతీ పట్టణాలలో నున్న గోవర్ధన పీఠాధిపతులు శ్రీ జగద్గురు శంకరాచార్యులు, అనంత శ్రీ స్వామి కర్పూరిజీ మహరాజ్, శ్రీ స్వామి, పరమానంద సరస్వతి, శ్రీ స్వామి ఆత్మదేవజ్ఞానజీ, తదితర ప్రముఖులు ఈసమ్మేళనములో పాల్గొనగలరు.

జాతీయ దేహదార్ఢ్య దళాల నిర్మాణం

వచ్చేవిద్యాసంవత్సరంనుండిస్కూళ్ళ పథకం అమలు

న్యూఢిల్లీ, ఫిబ్ర 14

వచ్చే విద్యాసంవత్సరంనుండి అన్ని సెకండరీ స్కూళ్లలో జాతీయ దేహదార్ఢ్యదళముల పథకము ప్రవేశపెట్టబడనున్నదిశాసనసంవత్సరంప్రారంభంనుండి అగ్రిలియరీ కెడెట్కోర్ రద్దు చేయబడుతుంది.

కొత్తగా ఏర్పరచే దళములకయి పాఠశాలలకు సూచనాత్మకముగా లోధనాప్రణాళిక నిర్ధంచేయబడినట్టి ప్రభుత్వములకు పంపబడినది.

రాష్ట్ర విద్యామంత్రులకు కేంద్ర విద్యామంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా వ్రాసిన ఒక లేఖలో జాతీయ దేహదార్ఢ్య దళాల నిర్మాణానికయి అన్ని ఏర్పాట్లు చేయబడాలని వచ్చే విద్యాసంవత్సరం నుండి ఈదళాలను అస్తిత్వంలోకి తేవాలని కోరారు. ఈ దళాల ఏర్పాటుకై ఈ నెల 27 న రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శుల సమావేశం ఏర్పాటు చేయబడుతున్నది.

కామన్వెల్త్ బాఫ్ టశేంద్రంలో భారతీయ పాదరక్షలను కొనవచ్చినవారికి చూపిస్తున్న కలకత్తా బాలిక కుమారి దేవికా మిశ్రా.

చరిత్రపై నెహ్రూ భావాలు

జవహర్లాల్ నెహ్రూ వృత్తిరీత్యా చరిత్రకారులు కాదు. విశ్వవిద్యాలయంలో ఆయన న్యాయ శాస్త్రాన్ని అధ్యయనం చేశారు. జీవ శాస్త్రంలో కూడాపట్టభద్రులయారు. అయినప్పటికీ ఆ మహా పురుషుడు తన జీవితాన్నంతనీ భారతస్వాతంత్ర్య పోరాటానికే అంకితం చేశారు. ఆ జాతీయ విమోచనోద్యమంలో సమస్యలను యెదుర్కొనవలసి వచ్చినప్పుడు, వాటిని భావాన్ని గురించి అర్థం చేసుకోడానికి ఆయన ప్రయత్నించే వారు. అదనుకోసము ఆ సంఘటనల పుట్టుపూర్వోత్తరాలను పరిశీలించవలసి వచ్చింది.

భారత ప్రజలు సాగించే జాతీయ స్వాతంత్ర్యోద్యమానికి నాయకత్వం వహించవలసి రావడంతో చరిత్ర పరిశీలనకు ఆయనకు ఎక్కువ తీరికలేకుండ లేదు. అదుపేత జైలులో ఉన్నకాలంలోనే ఆయన ఆ పని చేయగలిగారు.

1980 లో సహాయ నిరాకరణోద్యమంలో పాల్గొన్నందుకు ఆయనను, బ్రిటిషు వలస రాజ్యాధికారులు జైలులో పెట్టినప్పుడు ప్రపంచ చరిత్రపై తొలి పుస్తకాన్ని రచించారు. ఆ కాలములో వివిధదేశాల చరిత్రను గురించి ఆయన ఎక్కువగా చదివారు. దానిపై తమ భావాలను, నమ్మకాలను, తమ కుమార్తె ఇందిరకు వ్రాసిన లేఖలలో వ్యక్తపరిచారు. అప్పుడు ఇందిర బాలికగా ఉండేది. ఆ లేఖలు చాలా సులభమయిన భాషలో వ్రాయబడినాయి. తరువాత వాటినన్నిటినీ ఒక పుస్తకముగా వ్రాయదలించారు.

చరిత్రను అధ్యయనం చేసేటప్పుడు నెహ్రూ దానిలో సంఘటనలను గురించిన వర్ణనలకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చేవారు కారు, ఆ సంఘటనలకు కారణమైన విషయాలపైనే ఎక్కువ ఆసక్తి చూపేవారు. అందుచేతనే ఆయన, చరిత్రను గురించిన వివిధ భావాలను పరిశీలించారు. మానవ సమాజాభివృద్ధిని నడిపే సూత్రాలను అర్థం చేసుకోవాలనికది ఆయనకు తోడ్పడింది.

మార్క్స్, లెనిన్ల గ్రంథాలను ఆయన అధ్యయనం చేశారు. "భారత దర్శనం" అనే తమ గ్రంథంలో ఆయన, మార్క్స్, లెనిన్ల రచనల అధ్యయనం తనపై ఎక్కువ ప్రభావం కలిగించిందనీ, చరిత్రనూ సమకాలీన జీవితాన్ని మారిన దృక్పథంతో చూడడానికి తోడ్పడిందనీ పేర్కొన్నారు.

ఆయన రచించిన "ప్రపంచ చరిత్ర" లో ఎనిమిది అధ్యాయాలు, సోవియట్ యొక్క అభివృద్ధిని గురించీ, కారల్ మార్క్స్ కార్యకలాపాలను గురించీ, కార్మిక సంఘాల అభివృద్ధిని గురించీ, లెనిన్ కార్యకలాపాలను గురించీ, రష్యాలో సోవియట్ ప్రభుత్వ స్థాపను గురించి, తెలియజేస్తాయి.

చాలమంది పశ్చిమదేశాల చరిత్రకారులకూ, కొంత మంది భారతీయ చరిత్రకారులకూ భిన్నంగా, వర్గపోరాటచరిత్ర నిజమైన చరిత్ర అని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ మార్క్సిస్టు సిద్ధాంతాన్ని, పెట్టుబడిదారీయుగం అంతరించుతోందనే సమాచారాలలో హనుమకొండకిరాణా వర్తకులసంఘము ఏర్పాటు కాబడినది. ఈక్రింది వారు కార్యవర్గానికి ఎన్నుకోబడ్డారు.

శ్రీ టి. కమలాకర రావు-అధ్యక్షుడు; శ్రీయుతులు ప్రేమనుళు దాసు, ప్రభుదయాళు ఉపాధ్యక్షులు; శ్రీ సత్ప్రకాశ్ అర్య- కార్యదర్శి; శ్రీయుతులు పి. వి. రమణ్ సుదర్శనము-సంయుక్త కార్యదర్శి; శ్రీ ఆర్. రమణయ్య-కోశాధికారి.

మార్పుకు నిర్ణయంతో ఆయన ఏకీభవించారు.

అదే గ్రంథంలో ఆయన, ఇంతవరకూ ప్రపంచంమీద పెత్తనం వహించిన పెట్టుబడిదారీ విధానం, వలసవాద స్థితి పడిందనీ, అది నశించక తప్పదనీ రాశితోపాటు, దానివల్ల సంభవించిన చెడుకుకూడా చాలా వరకు తొలగిపోయి తీరుతుందని రాశారు. ఈ విప్లవయాన్నే తమ ఉపన్యాసాలలో కూడ నెహ్రూ పదే పదే నొక్కి చెబుతూ వుండేవారు

ఆర్థిక సమస్యలకూ, సాంకేతికజ్ఞానాభివృద్ధికీ నెహ్రూ గొప్ప ప్రాముఖ్యతనిచ్చారు. యూరపియన్ దేశాలు, సాంకేతిక విజ్ఞానరంగంలో తూర్పు దేశాలను మించిపోవడంవల్లనే అవి చాలా తూర్పుదేశాలను తమ వలసలుగాను, జానిస దేశాలుగాను చేసుకోగలిగాయని ఆయన అభిప్రాయం. అదుచేతనే, భారత దేశాన్ని పారిశ్రామికవంతం చేయాలని ఆయన గట్టిగా కోరారు. భారతదేశం తన ఆదాయాన్నంతా పైట పడటానికి ఆయోత్కర్షమార్గమని ఆయన భావించారు.

భారతదేశంలో బ్రిటిషు పరిపాలనను గురించి, భారతదేశాన్ని వారు తమ వలసగా మార్చడాన్ని గురించి, నెహ్రూ భావాలు ప్రత్యేకించి గమనించవలసినవి భారతదేశంపై బ్రిటిషు పెత్తనాన్ని ఆయన నిశితంగా విమర్శించారు. శాంతిధర్మతలను తెలకొల్పడానికి బదులు బ్రిటిషువారు భారతదేశాన్ని ఆర్థికంగాను, రాజకీయంగా అల్లకల్లోలం చేశారు.సాంస్కృతికంగా స్థంభింపచేశారు అని ఆయన పేర్కొన్నారు. భారతదేశానికి వచ్చిన బ్రిటిషువారు రాజకీయంగా గాని సాంఘికంగా గాని విప్లవ వాదులు కారని, బ్రిటన్ లోని అత్యంత అభివృద్ధి నిరోధక వర్గానికి ప్రతినిధులైన మితవాదులనీ, ఎ నెహ్రూ వ్రాశారు. యూరప్ లోని దేశాలలో ఇంగ్లండు అనేక విషయాలలో అత్యంత మితవాద దేశంఅని పేర్కొన్నారు.

రాజకీయ, సాంఘిక సంస్కరణల కోసం ప్రయత్నించిన వారందరినీ బ్రిటిషు వారు అణచివేశారు. బ్రిటిషు పరిపాలనలో భారతదేశంలో ఏర్పడిన ఆర్థిక, సాంస్కృతిక అభివృద్ధి కలిగివుండే అదివారి అభీష్టానికి వ్యతిరేకంగా జరిగినదే. బ్రిటిషువలన రాజ్యాధికారులు భారతదేశాన్ని తమ స్వంత రాష్ట్రంగా పరిగణించారని నెహ్రూ రాశారు. సమకాలీన పారిశ్రామిక పెట్టుబడిదారీ విధానానికి భారతదేశం ఒక పనిముట్టుగా, ఉపయోగించబడిందనీ, దానివల్ల భారతదేశానికి నష్టాలే గాని లాభాలు ఏమీ లేవని నెహ్రూ పేర్కొన్నారు.భారతప్రజల దారిద్ర్యానికి కారణం బ్రిటిషు పరిపాలనయేనని ఆయన తెలియజేశారు

నెహ్రూ ఎల్లప్పుడూ కూడ వలస విధానానికి వ్యతిరేకే. ఆయన రచనలలోనూ, ఉపన్యాసాలలోనూ, వలస విధానంవల్ల దాన్ని అనుసరించే దేశాలలో అభివృద్ధినిరోధకులు బలపడ్డారని, వలసదేశాలను దోచుకోవడం, ఆదేశాల ప్రజలను పీడించడం అనేవి ప్రజాస్వామ్యానికి సరిపడని సంగతులని ఎల్లప్పుడూ నొక్కి చెబుతూ వుండేవారు.

నెహ్రూ, ఉన్నత విద్యావంతులు, తమ దేశాన్ని అభివృద్ధిచేసే విషయంలో అభ్యుదయ భావాలు గలవారు. తమ దేశాన్ని, ప్రజలను ఆయన ఎంతగానో ప్రేమించేవారు. ఆయన గొప్ప దేశభక్తులు. శాంతికోసం, ప్రజాస్వామ్యం కోసం నిరవధికంగా పోరాడారు. వలస విధానానికి, అభివృద్ధి నిరోధక శక్తులకి వ్యతిరేకంగా పోరాడటం కోసమే ఆయన తమ జీవితాన్నంతనీ అంకితం చేశారు.

ఎ. ద్యాకోవ్.

పశ్చిమజర్మనీ వార్తలు:

మహానగరంలో షరోనగరం

డుస్సెల్ డార్ఫ్ (డాడ్), ఫిబ్రవరి 14

డుస్సెల్ డార్ఫ్‌కు సమీపములోని 100,000 చదరపు గజాల స్థలములో 1965 వసంతకాలానికి చిన్నసమూనా నగరాన్ని నిర్మిస్తున్నారు దీనికి మినీడోర్ అని నామకరణంచేశారు పశ్చిమ జర్మనీలో సుందరమైన భవనాలు, ప్రముఖ సాంస్కృతిక చిహ్నాలను వీనిలో అమరుస్తారు. ప్రేక్షకులు వానిని చూడవచ్చు. ఎక్కవచ్చు. వీటన్నింటినీ ముందుగా విల్లిడోమెల్ కర్మాగారంలో తయారు చేస్తున్నారు. ఈ సమూనా నగరం వివిధ యుగాల భవనాలతోనేకాక ఈకాలపు రవాణా పర్యాట్లు, ఆకాశహర్మ్యాలు, పార్కులతో కూడా కలిసివుంటుంది.

(యు.పి.ఎస్.)

16 వ సంయుక్త వారం

రామదాసు

బసంత్ రాజేశ్వర్

ఆటలు 1-00, 5-00, 9-00

17 వ వారం

వి. శాంతారామ్:

గీత్ గాయా పత్థరోనే

(ఈస్టుమన్ కలర్)

తారాగణం: శ్రీ శాంతారాం, జితేంద్ర, భారతి, సురేంద్ర, కె. దాటి.

దర్శకత్వం: వి. శాంతారాం

నౌరంగ్-హైదరాబాద్

ఆటలు: 2-45, 6-00, 9-30.

—విజయ రిలీజ్.

సమంగళి

దీపక్ హైదరాబాద్ సెలెక్టు బోలారం

ఆటలు: 2-30, 6-00, 9-30

6వ సంయుక్త వారం

పై మెరుగులే రంగుగాని మమతకు, మన్నుకు రంగులేదని నిరూపించిన ఉజ్జ్వల చిత్రం

శ్రీ వాణీ ఫిలిమ్స్ వారి:

నాదీ ఆడజన్మే

నిర్మాత: ఎస్. వి. రంగారావు. దర్శకత్వం: ఎ. సి. తిలోక్ చందర్ M A.

సంగీతం: ఆర్. సుదర్శనమ్.

తా: ఎస్. టి. రామారావు, సావిత్రి, జమున, ఎస్. వి. రంగారావు.

కమల్-హైదరాబాద్ ఆటలు: 2-30, 6-00, 9-30

అంజలి-సికింద్రాబాద్ ఆటలు: 2-15, 6-00, 9-30

మాయ రామా-వరంగల్. నాగేశ్వర్-కొత్తగూడెం.

—మూవీస్ (ప్రైవేట్) లిమిటెడ్ రిలీజ్.

అన్నదమ్ములమధ్య వర్ధిల్లిన జీవిత జ్వాల భిన్నవైఖరులు ప్రణయ సంఘర్షణగా మారి చివరకు ఆనందపు టుయ్యాల జాపాలలుగా సమకూరిన మధుర సామాజిక చిత్రం.

అనుపమ చిత్రం:

ఉయ్యాల జంపాల

నిర్మాత-దర్శకుడు: కె. బి. తిలక్. సంగీతం: పెండ్యాల.

తా: జగ్గయ్య, కృష్ణకుమారి, గుమ్మడి రమణారెడ్డి, సూర్యకాంతం, చలం, కుటుంబరావు, ప్రభాకర్ రెడ్డి, మీనాకుమారి వాసంతి.

జిమ్ ఖుద్ అలంకార్

పీర్ కంటిమస్జిద్, హైదరాబాద్. సికింద్రాబాద్

ప్రతిరోజు 2-30, 6-15, 9-30.

అలంకార్ (సికింద్రాబాదు)లో స్త్రీలకు ప్రత్యేక ఏర్పాటు

మరియు శ్రీనివాస రంగల్. —పూర్ణా పిక్చర్స్ రిలీజ్

7 వ సంయుక్త వారం

విజయలక్ష్మి పిక్చర్స్

విజయసింహ

నిర్మాత సుందర్ లాల్ నహాటా- డూండీ.

తా: కాంతారావు, రాజశ్రీ, రాజనాల, సత్యనారాయణ, బాలకృష్ణ, ఎల్. విజయలక్ష్మి.

రీగల్ హైదరాబాద్ రాహత్ ముషీరాబాద్

ఆటలు: 6-30, 9-30. ఆటలు: 6-15, 9-30

మనోహర్-సికింద్రాబాద్

ఆటలు: 2-45, 6-15, 9-30.

తదుపరి మార్పు: జగత్-హైదరాబాద్

మరియు మార్కండేయ-వరంగల్.

12 వ దిగ్విజయ సంయుక్త వారం!

మూడవ వారదిన్నుండి

పాండవ వనవాసము

దర్శకత్వం: K. కామేశ్వరరావు. నిర్మాత: A. S. R. ఆంజనేయులు

సాగర్-హైదరాబాద్ ప్యారడైజ్-సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు:

Edited Printed and Published by N. Narotham Reddy, M. A for the Golkonda Publication Ltd Golkonda Printing Press Hyderabad - (A P)